రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు :
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
ఛీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 102 | గురువారం 15 - 5 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 102 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 15 THURSDAY MAY 2025 | PAGES : 8 | Rs :2-00

## విజయవాడలో పశుసంవర్ధక శాఖ, టెక్ ఏఐ 2.0 సమ్మిట్

### ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు
### తాను ఉదయం పూట కేవలం ఆమ్లెట్ మాత్రమే తింటానని వెల్లడి
### ప్రొటీన్ ఫుడ్ కు ప్రాధాన్యత పెరుగుతోందని వివరణ




అమరావతి: దివంగత ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు గారు అధికారంలోకి వచ్చిన తర్వాతే రాష్ట్ర ప్రజలకు బియ్యం అందుబాటులోకి వచ్చాయని, అంతకుముందు చాలా ప్రాంతాల్లో ప్రజలు జొన్నలు, రాగులు వంటి వాటినే ప్రధాన ఆహారంగా తీసుకునేవారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుచేశారు. మారు తున్న కాలానికి అనుగుణంగా ప్రజల ఆహారపు అలవాట్లు కూడా గణనీయంగా మారుతున్నా యని ఆయన పేర్కొన్నారు. విజయవాడలో పశు సంవర్ధక శాఖ, టెక్ ఏఐ 2.0 సమ్మిట్ లో సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఆసక్తికర అంశాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, చంద్రబాబు నాటి పరిస్థితులను వివరించారు. "కొన్ని ప్రాంతాల్లో రాగి, మరికొన్ని ప్రాంతాల్లో జొన్నలు తినేవాళ్ళు. కానీ, మన నాయకుడు ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రి అయ్యాక రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టడంతో అందరికీ అన్నం తినే అవకాశం లభించింది. కరవు ప్రాంతాల్లో కూడా అప్పుడప్పుడే అన్నం తినడం ప్రారంభించారు" అని ఆయన తెలిపారు. అయితే, ప్రస్తుత పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని, బియ్యం అధికంగా తీసుకోవడం వల్ల మధుమేహం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. "మనిషి ఆరోగ్యం మనం తినే తిండి, మన అలవాట్లు, జీవనశైలిపై ఆధారపడి ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. ప్రోటీన్లు అధికంగా ఉండే చికెన్, చేపలు, గుడ్లు వంటి ఆహారానికి ప్రాధాన్యత పెరుగుతోంది. గుడ్ల వినియోగం తగ్గిందని కొందరు మిత్రులు చెబుతున్నారు, దీనిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. నేను కూడా ఉదయం అల్పాహారంగా కేవలం ఆమ్లెట్ మాత్రమే తీసుకుం టాను, నా జీవనశైలిని పూర్తిగా మార్చుకున్నాను" అని ఆయన వివరించారు. ప్రోటీన్లతో పాటు, సమతుల ఆహారం కోసం సిరిధాన్యాలు (మిల్లెట్స్), పండ్లు, కూరగాయల వినియోగం కూడా గణనీయంగా పెరుగుతోందని ముఖ్యమంత్రి తెలి పారు. ఈ మార్పుల నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తం గా ఉద్యానవన పంటలకు (హార్టికల్చర్) ప్రాధా న్యత పెరిగిందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం కూడా హార్టికల్చర్‌ను ప్రోత్సహిస్తోందని స్పష్టం చేశారు.

## ప్రతినెలా సంక్షేమం అందేలా 'ఏడాది క్యాలెండర్'..

### తెదేపా పొలిట్ బ్యూరో కీలక నిర్ణయాలు



అమరావతి: తెలుగుదేశం పార్టీలో ఒకే పదవిలో 3 సార్లు కంటే ఎక్కువ ఉండరాదన్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ప్రతిపాదనపై పొలిట్ బ్యూరోలో నిర్ణయం తీసుకున్నారు. మూడు పర్యాయాలు.. ఆరేళ్లుగా ఉన్న మండల పార్టీ అధ్యక్షుల్ని మార్చాలని నిర్ణయించారు. 3 సార్లు మండల పార్టీ అధ్యక్షులుగా చేసిన వారికి ఆ పైస్థాయి పదవి లేదా ఇతర సమాంతర పదవి ఇవ్వాలని స్పష్టం చేశారు. తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పొలిట్ బ్యూరో సమావేశం ముగిసింది. అనంతరం పొలిట్ బ్యూరో కీలక నిర్ణయాలను మంత్రి అచ్చెన్నాయుడు మీడియాకు వివరించారు. ప్రతి నెలా సంక్షేమం అందేలా ఏడాది క్యాలెండర్ రూపకల్పనకు పొలిట్ బ్యూరో నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఉగ్రదాడిలో అమరులైన వారికి సంఘీభావంగా ఈనెల 16, 17, 18 తేదీల్లో తిరంగా ర్యాలీలు నిర్వహించాలని పొలిట్ బ్యూరో నిర్ణయించిందని, తెలుగుదేశం, జనసేన, భాజపాతో కలిసి అన్ని నియోజకవర్గాల్లో ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా నిర్వహించిన ప్రధాని మోదీ, త్రివిధ దళాలను పొలిట్ బ్యూరో అభినందిస్తూ తీర్మానం చేసినట్లు వివరించారు. పద్మభూషణ్ అందుకున్న పొలిట్ బ్యూరో సభ్యుడు నందమూరి బాలకృష్ణకు పొలిట్ బ్యూరో అభినందనలు తెలిపిందన్నారు.

**ముందుగానే దీపం పథకం నగదు చెల్లింపులు..**

-ముందుగానే దీపం పథకం నగదు చెల్లింపులు. లబ్ధిదారుల ఖాతాల్లో సిలిండర్ బుకింగ్ కంటే ముందే నగదు చెల్లించాలని నిర్ణయం
-ఏడాదిలో 3 సిలిండర్ల నగదును ఒకేసారి చెల్లించాలని నిర్ణయం
-లబ్ధిదారులు సిలిండర్ ఎప్పుడు బుక్ చేసుకున్నా, సిలిండర్ తీసుకోకపోయినా 3 సిలిండర్ల నగదు ఒకేసారి వారి ఖాతాల్లో వేసేలా నిర్ణయం
-ప్రతి నెలా సంక్షేమం అందేలా ఏడాదికి సరిపడా సంక్షేమ క్యాలెండర్ విడుదలకు నిర్ణయం
-జూన్ 12న ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా లక్ష మంది ఒంటరి మహిళలు, వితంతువులకు ఫించన్లు ఇవ్వాలని నిర్ణయం
-లక్ష మంది ఒంటరి మహిళలు, వితంతువులకు గత ప్రభుత్వం నిలుపుదల చేసిన ఫించన్లు పునరుద్ధరించాలని నిర్ణయం
-తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు జూన్ 12న ప్రారంభించాలని నిర్ణయం
-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రెండు నెలల్లో ప్రారంభించేలా చర్యలకు నిర్ణయం

## ఏపీ పాలిసెట్‌లో అదరగొట్టిన విద్యార్థులు.. 19మందికి 120/120 మార్కులు



అమరావతి ఏపీలోని పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహిం చిన పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పాలిసెట్-2025) ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఈ పరీక్షల్లో 19 మంది విద్యార్థులు 120కి 120 మార్కులతో అదరగొట్టారు. ఈ విద్యార్థుల అపూర్వ విజయాన్ని మంత్రి నారా లోకేశ్ అభినందించారు. వారి కృషి, అంకితభావాన్ని ప్రశంసించారు. ఈ ఏడాది పాలిసెట్‌లో 95.36శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఈసారి మొత్తంగా 1,39,840 మంది పాలిసెట్ రాయగా.. వీరిలో 1,33,358 మంది పాసైనట్లు మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 30న AP Polycet 2025 పరీక్షను స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ అధికారులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇటీవల ఫైనల్ కీ విడుదల చేసిన అధికా రులు.. తాజాగా ఫలితాలను విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాలిసెట్‌కు 1,57,482 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో 1,39,840 మంది పరీక్ష రాశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లోని డిప్లొమా (ఇంజినీరింగ్, నాన్-ఇంజినీ రింగ్/ టెక్నాలజీ)సీట్లనుపాలిసెట్ ర్యాంకు ఆధారంగా భర్తీ చేస్తారు.

## కల్నల్ సోఫియా ఖురేషిపై వ్యాఖ్యలు..
## మధ్యప్రదేశ్ మంత్రికి హైకోర్టు షాక్



న్యూఢిల్లీ : కల్నల్ సోఫియా ఖురేషీపై చేసిన వ్యాఖ్యలతో వివాదంలో చిక్కుకున్న మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షాకు ఆ రాష్ట్ర హైకోర్టు షాకిచ్చింది. ఖురేషిపై ఆయన చేసిన వ్యాఖ్యల విషయంలో జోక్యం చేసుకున్న హైకోర్టు, ఆయనపై తక్షణమే పోలీసు కేసు నమోదు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ (డీజీపీ)కి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కల్నల్ సోఫియా ఖురేషిని ఉద్దేశించి విజయ్ షా చేసిన కొన్ని వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఈ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమైన నేపథ్యంలో, విషయం న్యాయస్థానం దృష్టికి చేరింది. దీనిపై విచారణ చేపట్టిన మధ్యప్రదేశ్ హైకోర్టు, మంత్రి హోదాలో ఉన్న విజయ్ షా వ్యాఖ్యల విషయంలో తీవ్రంగా స్పందించింది. ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖకు చెందిన అత్యున్నత అధికారి డీజీపీని ఆదేశించింది. పాక్ మతోన్మాదులు పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడితే, వారి సోదరినే (సోఫియా ఖురేషి మతాన్ని ఉద్దేశించి) తాము పాకిస్థాన్ పంపి ఆపరేషన్ సిందూర్ చేపట్టామని మధ్యప్రదేశ్ మంత్రి, బీజేపీ నేత కున్వర్ విజయ్ షా వ్యాఖ్యానించడం వివాదాస్పదమైంది.

## సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రమాణస్వీకారం



దిల్లీ: సుప్రీంకోర్టు 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఉప రాష్ట్రపతి, ప్రధానవ ంంత్రితోపాటు, కేంద్ర మంత్రులు, ఇతర అతిథుల సమక్షంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆయనతో ప్రమాణస్వీకారం చేయించా రు. ప్రధాని నరేంద్రమోదీ ఆయనకు అభినం దనలు తెలిపారు. 2019 మే 24 నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న ఆయన అనేక రాజ్యాంగ ధర్మాసనాల్లో సభ్యు డిగా చరిత్రాత్మక తీర్పుల్ని వెలువరించారు. సీజేఐగా ఆరు నెలలు కొనసాగి నవంబరు 23న పదవీవి రమణ చేస్తారు. సీజేఐ పీఠాన్ని అధిరోహించిన రెండో దళిత వ్యక్తిగా గవాయ్‌గా పేరు పొందారు.

**సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రమాణం**

మహారాష్ట్రలోని అమరావతిలో 1960 నవంబరు 24న జన్మించిన గవాయ్ 1985 మార్చి 16న న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగారు. 2003 నవంబరు 14న బాంబే హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ గవాయ్ 2005 నవంబరు 12న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొంది ఆ హైకోర్టు ప్రధాన ధర్మాసనం ఉన్న ముంబయితో పాటు, నాగ్‌పుర్, ఔరంగాబాద్, పనాజీ ధర్మాసనాల్లో సేవలందించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. గత ఆరేళ్లలో జస్టిస్ గవాయ్ సుమారు 700 ధర్మాసనాల్లో భాగస్వామ్యం పంచుకొని రాజ్యాంగ, పరిపాలన, సివిల్, క్రిమినల్ చట్టాలు, వాణిజ్య వివాదాలు, ఆర్బిట్రేషన్, విద్యుత్తు, విద్య, పర్యావరణానికి సంబంధించిన కేసులను విచారించారు.

## సింధూ జలాలపై పునఃసమీక్షించండి..

### భారత్‌కు పాకిస్థాన్ విజ్ఞప్తి



దిల్లీ: సింధూ జలాల ఒప్పందం నిలిపివేత వల్ల జరిగే నష్టం ఏంటో పాకిస్థాన్‌కు తెలుసొచ్చింది. మొన్నటి వరకు ఈ అంశంలో తీవ్ర స్వరంతో మాట్లాడిన దాయాది ఇప్పుడు ఆత్మరక్షణలో పడినట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణకు అంగీకరించిన భారత్.. సింధూ జలాల విషయంలో వెనక్కి 'తగ్గేదే లే' అని ప్రకటించడంతో ఇప్పుడు కాళ్ల బేరానికి వచ్చింది. నిర్ణయాన్ని పునః సమీక్షించుకోవాలంటూ కోరింది. ఈ మేరకు భారత ప్రభుత్వానికి లేఖ రాసింది. సింధూ జలాలు నిలిపివేస్తే పాక్‌లో తీవ్ర దుర్భిక్షం నెలకొంటుందంటూ భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు పాక్ జలవనరుల శాఖ లేఖ రాసినట్లు సమాచారం. ఈ విషయంలో చర్చించేందుకు పాక్ సిద్ధంగా ఉందని పేర్కొంది. ప్రోటోకాల్‌లో భాగంగా ఈ అంశాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు తెలుస్తోంది. అయితే, రక్తం, నీరు రెండూ కలిసి ప్రవహించలేవంటూ ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రధాని మోదీ ఇప్పటికే స్పష్టంచేశారు. పాక్‌తో చర్చలంటూ జరిగితే ఉగ్రవాదం, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పైనే అని పేర్కొన్నారు.

**ఏమిటీ ఒప్పందం..?**

పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడి అనంతరం సింధూ జలాల ఒప్పందం నుంచి వైదొలుగుతున్నట్లు భారత్ ప్రకటించిన సంగతి తెలిసిందే. సింధూ, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి వరల్డ్ బ్యాంకు మధ్యవర్తిత్వం లో భారత్, పాకిస్థాన్ మధ్య ఒప్పందం 1960లో కుది రింది. ఈ ఒప్పందంపై అప్పటి భారత ప్రధాని నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సంతకాలు చేశారు. ఈ డీల్ ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారత్ కు హక్కులు లభించాయి. సింధూ నదితోపాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పేందుకు సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది.

## కల్నల్ సోఫియా ఖురేషీపై బీజేపీ ఎంపీ వ్యాఖ్యలు... షర్మిల ఫైర్

- ఆపరేషన్ సిందూర్ తో ఎంతో ఫేమస్ అయిన కల్నల్ సోఫియా ఖురేషీ
- సోఫియా ఖురేషీపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ కున్వర్ విజయ్ షా
- ఇవి ఆయన నోరు జారిన మాటలు కావన్న షర్మిల
- బీజేపీ మనస్తత్వంలో పేరుకుపోయిన కుళ్లుకు నిదర్శనమని విమర్శలు




అమరావతి: ఆపరేషన్ సిందూర్ లో ఎంతో కీలకంగా వ్యవహరించిన కల్నల్ సోఫియా ఖురేషీని ఉద్దేశించి బీజేపీ ఎంపీ కున్వర్ విజయ్ షా చేసిన మతపరమైన, లైంగిక వివక్షాపూరిత వ్యాఖ్యలు అత్యంత అవమానకరమని, దిగ్భ్రాంతికి గురిచేశా యని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలు కేవలం ఆయన నోరు జారిన మాటలు కావని, బీజేపీ మనస్తత్వంలో పేరుకుపోయిన కుళ్లుకు ఇది స్పష్టమైన నిదర్శనమని ఆమె అభిప్రాయపడ్డారు. ఓ మహిళా ఆర్మీ అధికారిణిపై బీజేపీ ఎంపీ చేసిన వ్యాఖ్యలు సమాజంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో వైఎస్ షర్మిల స్పందించారు. "బీజేపీ ఎంపీ కున్వర్ విజయ్ షా, కల్నల్ సోఫియా ఖురేషీపై చేసిన మతతత్వ, లైంగిక వివక్షాపూరిత దాడి కేవలం మాటల్లో పొరపాటు కాదు. ఇది బీజేపీ మనస్తత్వంలోని కుళ్లును ప్రతిబింబిస్తుంది. ఆయన వ్యాఖ్యలకు మద్దతుగా చప్పట్లు కొట్టిన వారు ఈ విషయాన్ని మరింత ధృవపరిచారు" అని షర్మిల పేర్కొన్నారు. "మోదీ అండ్ కో గొప్పగా చెప్పుకునే 'కొత్త భారతదేశం' ఇదేనా? గౌరవనీయులైన మహిళా అధికారులను ఇంత నీచమైన మతోన్మాదంతో అవమానించడమేనా నవభారతం?" అని షర్మిల తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. ఇది విడిగా జరిగిన సంఘటన కాదని, బీజేపీ మౌలిక సిద్ధాంతమే మతపరమైన ధృవీకరణపై ఆధారపడి ఉందని షర్మిల ఆరోపించారు. "దేశభక్తి ముసుగులో విద్వేషాన్ని దాచిపెట్టి, మతతత్వ రాజకీయాలు చేయడం బీజేపీకి అలవాటుగా మారింది. కేవలం ఎన్నికల లబ్ధి కోసం భారతీయుల మధ్య విభజన రేఖలు గీస్తూ, మన సమాజపు సున్నితమైన నిర్మాణాన్ని అస్థిరపరుస్తున్నా రు" అని ఆమె విమర్శించారు. దేశ ఐక్యతను దెబ్బతీస్తూ, మహిళలను అగౌరవపరుస్తూ, ప్రజాస్వామ్యా నికి సిగ్గుచేటు తెస్తున్న ఇటువంటి వారిని భారతదేశం తిరస్కరించాల్సిన సమయం ఆసన్నమైందని షర్మిల వ్యాఖ్యానించారు. దేశ ప్రయోజనాలను కాలరాస్తూ, విద్వేషాన్ని వ్యాప్తి చేసే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.

# ఎడిటోరియల్

## మన భద్రతా వ్యూహంలో.. కొత్త అధ్యాయం

ఉగ్రవాదంపై తన విధానాన్ని మరోసారి చాటి చెప్పి భారత్, ఇటీవల నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' ద్వారా అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది. ఈ ఆపరేషన్ కేవలం ఒక సైనిక చర్య మాత్రమే కాక, కోట్లాది భారతీయుల భావోద్వేగాలకు ప్రతీకగా నిలిచింది. 'ఉగ్రవాదం, చర్చలు కలిసి ఉండలేవు. రక్తం, నీరు కలిసి పారవు, ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక సైనిక చర్య కాదు. ఇది భారత సైనిక పరా క్రమానికి ఒక కొత్త అధ్యాయం. ఉగ్రవాదంపై పోరాటంలో మైలురాయి చర్య' అని మోదీ స్పష్టంగా తెలిపారు. ఇది తాత్కాలిక చర్య కాదు.. దీని వెనుక ఉన్న విధాన మార్పే ప్రపంచం గమనించాల్సిన అంశం.ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహెల్గాంలో జరిగిన దారుణ ఉగ్రదాడిలో అమాయక పౌరులు, తమ కుటుంబాల ఎదుటే హత్య చేయబడిన సంఘటన దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ దాడిని కేవలం క్రూర నేరంగా కాకుండా, భారతీయ గౌరవం, సామరస్యం మీద జరిగిన కుట్రగా ప్రధాని మోడీ అభివర్ణించారు.ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా మే 6 – 7 తేదీలలో భారత సాయుధ దళాలు పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర శిక్షణా శిబిరాలపై ఖచ్చితమైన క్షిపణి, డ్రోన్ దాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో దశాబ్దాలుగా భారత్‌కు ముప్పుగా ఉన్న 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ చర్య ఉగ్రవాద నిర్మూలనలో కీలక మలుపుగా నిలిచింది. భారత దాడులు పాకిస్తాన్‌ను కుదిపేశాయి. పాకిస్తాన్ సైనిక స్థావరాలు, వాయుసేన స్థావరాలు, నౌకాదళ ప్రధాన కేంద్రంపై నేరుగా దాడి చేయడం వారి మౌలిక సదుపాయాలను మాత్రమే కాక, మనో ధైర్యాన్ని కూడా ఛిన్నాభిన్నం చేసింది. బహావల్‌పూర్, మురిద్కే వంటి ప్రదేశాలు, గతంలో 911, లండన్ ట్యూబ్ దాడులు, ముంబయి ఉగ్రదాడులతో అనుసంధానించబడిన కేంద్రాలుగా ఉండగా, ఇప్పుడు భారత్‌కి సునాయాస లక్ష్యాలుగా మారాయి.ఈ ఆపరేషన్ విజయానికి 'మేడ్ ఇన్ ఇండియా' రక్షణ పరికరాలు కీలకంగా నిలిచాయి. ఇది స్వదేశీ రక్షణ సామర్థ్యాలపై ప్రభుత్వ నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. ఆధునిక డ్రోన్లు, ఖచ్చితమైన క్షిపణులు... ఇవన్నీ భారత్ త్రివిధ దళాల పోరాట పటిమకి ఆధునిక సాంకేతిక వినియోగానికి పరిపక్వతకు సంకేతాలు.. మన భద్రతా సిద్ధాంతంలో మూడు ప్రధాన మార్పులు చోటు చేసుకున్నాయి. అవి కఠినమైన ప్రతీకారం ఉగ్రవాదంపై భారతదేశం ఇక నిర్దయగా, నిర్దిష్టంగా ప్రతీకారం తీసుకుంటుంది. భారత్ అణు బెదిరింపులను లెక్కచేయదు.. దానికంటే ప్రాధాన్యం దేశ గౌరవం అని ఈ ఆపరేషన్ సిందూర్ నిరూపించింది.భారత రాఫెల్ యుద్ధ విమానాల నుంచి ప్రయోగించిన క్రూయిజ్ క్షిపణులు ఫ్రాన్స్, యూకే సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. ఈ ఖచ్చితత్వ దాడి ఆయుధం కొన్ని అత్యాధునిక లక్షణాలతో రూపొందించ బడింది. ఈ ఆయుధం రాడార్‌లకు చిక్కకుండా లక్ష్యాన్ని చేరు తుంది. భారీ కాంక్రీటు బంకర్లను ధ్వంసం చేయగల సత్తా కలిగి వుంది. శక్తివంతమైన వార్‌హెడ్ ఉండటంతో పాటు లక్ష్యాలను స్వయంగా గుర్తించగలదు. 250 కి.మీ పైగా ప్రయాణించగలదు, అంత దూరం ఉన్న లక్ష్యాలను ఇక్కడి నుండే దాడి చేయగలదు. ఈ క్షిపణులను ఉపయోగించి బహావల్పూర్, మురీద్కే వంటి ఉగ్ర స్థావరాలను అత్యంత ఖచ్చితంగా ధ్వంసం చేశాయి. అదే సమయంలో, భారత్, రష్యా కలిసి అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్షిపణులు కూడా ఉపయోగించబడ్డాయి. ఇవి ప్రపంచంలోనే అత్యంత వేగంగా ప్రయాణించే క్రూయిజ్ క్షిపణులలో ఒకటి. వీటిని కీలకమైన పాకిస్తాన్ మౌలిక సదుపాయాలను వేగంగా ధ్వంసం చేయడానికి వినియోగించారు.ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లో ఎస్–400 విస్తృతమైన రేంజ్‌ను కలిగి ఉంది. 600 కి.మీల దూరంలోని లక్ష్యాలను సైతం ఇది గుర్తించగలదు. 400 కిలోమీటర్ల వరకూ మిసైళ్లను ప్రయో గించి శత్రు దేశాలకు చెందిన యుద్ధ విమానాలు (%ఖీ–16, ఖీ%–35, సుఖోయ్–30), క్రూయిజ్ క్షిపణులు, బాలిస్టిక్ మిసైళ్లు, డ్రోన్లు, ఇతర హానికర వాయుసేన వస్తువులను నాశనం చేయగలిగింది. దీని రియాక్షన్ టైమ్ కూడా చాలా తక్కువగా ఉండటం వల్ల 5–10 సెకన్లలో కదులుతున్న టార్గెట్‌ను లాక్ చేసి నేల కూల్చగలిగింది. ఈ అత్యాధునిక ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లో ఉన్న కీలకమైన సాంకేతిక అంశాలు ఏకకాలంలో 100 కంటే ఎక్కువ లక్ష్యాలను ట్రాక్ చేయగలదు. 4 రకాల మిసైళ్లతో విభిన్న రేంజ్‌లలో రక్షణ. లక్ష్యాన్ని 5–10 సెకన్లలో గుర్తించి తిప్పికొట్టే సామర్థ్యం. వాహనాలపై కదిలే విధంగా రూపొందించబడిన ఈ వ్యవస్థ ఎక్కడికైనా తేలికగా మోహరించగలదు.2016లో రక్షణ మంత్రి మనోహర్ పారికర్ తీసుకున్న దృఢమైన నిర్ణయం ఫలితంగా, %ూ%–400 కొనుగోలు చేయవద్దని అమెరికా, భారత్‌పై ఎంతో ఒత్తిడి తీసుకువచ్చింది. మన దేశంలోని నేతలు వ్యతిరేకించినప్పటికీ.. భారత్‌కి చైనా, పాకిస్తాన్ నుంచి పొంచి ఉన్న ముప్పు కారణంగా వీటిని రష్యా నుంచి కొనుగోలు చేశారు. అదే ఇప్పుడు మనల్ని కాపాడింది. అదే కాకుండా ప్రపంచంలోనే అత్యుత్తమ డిఫెన్స్ టెక్నాలజీ ఆయన హయాంలోనే భారత్‌కు లభ్యమైంది. ఇప్పుడు ఆ విజ్ఞానం వాస్తవంగా ఫలాలు ఇస్తోంది. సాంకేతిక సమన్వయం, విజయం వెనుక ఉన్న శాస్త్రీయ శక్తి ఈ ఆపరేషన్ విజయవంతంగా సాగడానికి ప్రధాన కారణం.. భారత సైన్యం అత్యంత ఆధునిక వ్యవస్థలను ఖచ్చితంగా సమన్వయం చేయడమే. రియల్ టైం శాటిలైట్ ఇమేజింగ్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ జామింగ్ టెక్నా లజీలు Network-centric warfare ఆధారిత సమాచార బదిలీ మొత్తంగా, ఆపరేషన్ సిందూర్ ఒక సాంకేతిక విజ్ఞాన ఆధారిత దేశభక్తి.. శాస్త్ర, వ్యూహ, సామర్థ్యాల సమన్వయ రూపకల్పనగా నిలిచింది. ఇది భవిష్యత్తులో భారతదేశం సాధించబోయే వ్యూహాత్మక ఆధిక్యం వైపు తీసుకెళ్లే మరొక అడుగు.

## ఆక్రమించుకొని నివాసముంటున్న పోరంబోకు భూములను రెగ్యులైజేషన్ చేసేలా జీఓ మంజూరు



రాయల్ జర్నలిజం(బాపట్ల) మే 14 : రాష్ట్రంలోభూముల రీ సర్వే ప్రక్రియ వేగ వంతంగా పూర్తి చేయాలని భూ పరిపాలన శాఖ అడిషనల్ కమీషనర్ ప్రభాకర్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం అమరావతి సచివాలయం నుండి భూముల రీ సర్వే, రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేయబడిన గ్రామాల లో భూముల రీ సర్వే కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. రాష్ట్రంలో రెండో విడత భూముల రీ సర్వే చేయడానికి ఎంపిక చేసిన గ్రామాల్లో కూడా రీ సర్వే కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వ పోరంబోకు భూములను ఆక్రమించుకొని నివాసముంటున్న వారికి భూములను రెగులైజేషన్ చేయడానికి ప్రభుత్వం జీఓ మంజూరు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ప్రభుత్వం జారీ చేసిన రెగ్యులేషన్ జీవో ప్రకారం ప్రతిపాదనలు తయారుచేసి భూ పరిపాలన శాఖ కార్యాలయం పంపించవలసిందిగా ఆయన అధికారులను ఆదేశించారు. బాపట్ల జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి మాట్లాడుతూ జిల్లాలో రేపల్లె డివిజన్ సంబంధించి 100 మంది లబ్ధిదారులు డొంక పోరంబోకు భూములను ఆక్రమించుకుని నివాసాలుఉంటున్నారని ఆయన చెప్పారు. ప్రభుత్వ భూములను



ఆక్రమించుకుని నివాస ఏర్పాటు చేసుకున్న వారి వివరాలను పట్టాల మంజూరు నిమిత్తం ప్రతిపాదన తయారుచేసి ప్రభుత్వానికి పంపిస్తామని కలెక్టర్ తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్ లో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, సర్వేశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదం సంభవించినపుడు ఏవిధమైన నష్ట నివారణ చర్యలు తీసుకోవాలి



రాయల్ జర్నలిజం,గుంటూరు,మే 14 :రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ సూచనల మేరకు జిల్లా ఇన్ చార్జ్ కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ ఆదేశాల మేరకు గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం సంభవించినపుడు ఏవిధమైన నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని అనే దానిపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కే. ఖాజావలి తెలిపారు.బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో విపత్తుల నిర్వహణ శాఖ ప్రాజెక్టు మేనేజర్ ఏ.లక్ష్మీ కుమారి పర్యవేక్షణలో రెవెన్యూ , అగ్నిమాపక శాఖ , పోలీస్, ఎన్డిఆర్ఎఫ్ , ఎస్డిఆర్ఎఫ్ , వైద్య ఆరోగ్య శాఖ , మున్సిపల్ శాఖ ల సమన్వయంతో మాక్ డ్రిల్ ను నిర్వహించడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కే. ఖాజావలి పేర్కొన్నారు. అనంతరం ఆర్ డి ఓ విలేకరులతో మాట్లాడుతూ వరదలు , తుఫానులు , అగ్నిప్రమాదాలు వంటి ప్రకృతి విపత్తులు సంభవించినపుడు ప్రజల్లో అవగాహన కల్పించి వీలైనంత వరకు నష్టాన్ని తగ్గించడానికి అన్ని జిల్లాల్లో ఈ రోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా నేడు జిల్లాలో అగ్నిప్రమాదం సంభవించినపుడు సంబంధిత శాఖల సమన్వయంతో చేపట్టవలసిన నష్ట నివారణ చర్యలను మాక్ డ్రిల్ ద్వారా ప్రత్యక్షంగా చూపించడం జరిగిందన్నారు. ప్రతి కార్యాలయంలో ఫైర్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక శాఖ వారు వచ్చే లోపు మనం కొంత నష్ట నివారణ చేసుకునే అవకాశం వుందన్నారు. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు జరిగినపుడు ప్రాణ , ఆస్తి నష్ట నివారణ ప్రధాన ఉద్దేశమని , ఈ రోజు కలక్టరేట్ లో నిర్వహించిన మాక్ డ్రిల్ లో ఫైర్ యాక్సిడెంట్ జరిగినపుడు ముందుగా ఇండికేషన్ గా పొగ వస్తుందని , కార్యాలయంలో వున్న సిబ్బందిని బయటకు తీసుకుని పోవాలని , తక్కువ సమయంలో ఎక్కువ నష్టాన్ని నివారించడానికి ప్రయత్నం చేస్తామన్నారు. అగ్నిప్రమాదలు జరిగినపుడు రెవెన్యూ , పోలీస్, ఆపద మిత్ర , ఎన్డిఆర్ఎఫ్ , ఎస్డిఆర్ఎఫ్ , వైద్య ఆరోగ్య శాఖ , మున్సిపల్ శాఖలు సమన్వయంతో పని చేస్తాయన్నారు. ముందుగా డాగ్ స్కాడ్స్ పేలుడు పదార్థాలు వున్నాయోనని తనిఖీ చేయడం జరుగుతుందని , మెట్ల మార్గం అందుబాటులో లేనపుడు పై అంతస్తుల్లో వున్న వారిని ల్యాడర్ల ద్వారా క్రిందకు తీసుకురావడం జరుగుతుందన్నారు.



ప్రమాదంలో గాయపడిన వారిని ఎన్డిఆర్ఎఫ్ , ఎస్డిఆర్ఎఫ్ , పోలీస్ సిబ్బంది స్ట్రెక్చర్ పై తరలించడం జరుగుతుందని , మెట్లు , నిచ్చెన అవకాశం లేని చోట ఫైర్ నాట్ రోప్ ద్వారా రక్షించడం జరుగుతుందన్నారు. ఈ మాక్ డ్రిల్ లో ఎన్డీఆర్ఎఫ్ ఇద్దరినీ , ఎస్డీఆర్ఎఫ్ ముగ్గురిని , ఫైర్ సిబ్బంది నలుగురిని , ఆపద మిత్ర ఇద్దరిని రెస్క్యూ చేసినట్లు తెలియజేశారు. డి.యం అండ్ హెచ్ డా. విజయలక్ష్మీ మాట్లాడుతూ మాక్ డ్రిల్ లో 74 మందిని రెస్క్యూ చేసి ఫస్ట్ ఎయిడ్ చేసి రక్షించడం జరిగిందని , ఒకరికి ఇక్కడే చికిత్స అందించడం జరిగిందని , జీజీహెచ్ ను ఇద్దరికీ చికిత్స నిమిత్తం పంపడం జరిగిందన్నారు. ఈ మాక్ డ్రిల్ కు వైద్య ఆరోగ్య శాఖ , డాక్టర్లు , సిబ్బంది పూర్తిగా సన్నద్ధమై రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ జ్యోతి బసు , ఏఆర్ డీఎస్పీ ఏడు కొండల రెడ్డి , ఆర్ ఎఫ్ ఓ జిలానీ , జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ కృష్ణావతార్ , కలక్టరేట్ ఏ.ఓ పూర్ణచంద్ర రావు , హెచ్ సెక్షన్ పర్యవేక్షకురాలు మల్లేశ్వరి , కలక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితాలకు బంగారు బాటలు వేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

రాయల్ జర్నలిజం(బాపట్ల) మే 14: ప్రభుత్వ వసతి గృహాలలోని విద్యార్థులు ఆణిముత్యాలుగా ఎదిగారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రశంసించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన ఎస్సీ సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. ప్రభుత్వ వసతి గృహాలలోని విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం పరీక్షల్లో ప్రతిభ కనబరచడంతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం వారికి జిల్లా కలెక్టర్ అవార్డులు, పతకాలను ప్రదానం చేశారు. ఉన్నత లక్ష్యాలతో మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. రేపల్లె ప్రభుత్వ కళాశాల వసతి గృహంలో వసతి పొందుతూ 973 మార్కులు సాధించిన విద్యార్థి సిహెచ్ బసవయ్యను జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి సత్కరించారు. కళాశాల వసతి గృహాల కేటగిరీలో రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం సాధించడంపై ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మీ బంగారు జీవితానికి బాటలు వేసుకోవాలన్నారు. విద్యార్థి బసవయ్యకు ప్రభుత్వం ప్రకటించిన



రూ.15 వేల నగదు బహుమతిని కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. 90 శాతానికి పైగా మార్కులు సాధించిన మొత్తం ఐదుగురు విద్యార్థులను కలెక్టర్ ప్రశంసించారు. జూనియర్ ఇంటర్మీడియట్ లో 90 శాతం పైగా మార్కుల సాధించిన ఐదుగురు విద్యార్థులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో ద్వితీయ సంవత్సరంలో మరింత అధికంగా మార్కులు సాధించాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో ఉంటూ పదో తరగతి పరీక్షలు రాసి 85 శాతానికి మించి మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. చీరాల ఏ ఎస్ డబ్ల్యూ ఓ పరిధిలోని ఆరు వసతి గృహాలలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన సదరు సహాయ ఎస్సీ సంక్షేమ అధికారి చిన్న సైదారెడ్డిని కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి జె రాజదెబోరా, పర్యవేక్షకులు ఆంఠ్ర శ్రీనివాసులు, ఏ ఎస్ డబ్ల్యూఓలు, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్: పురందేశ్వరి

విజయవాడ: ప్రపంచంలో 11వ ఆర్థిక శక్తిగా ఉన్న భారత్.. ప్రధాని మోదీ హయాంలో ఐదో స్థానానికి చేరిందని భాజపా ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు.భవిష్యత్తులో జపాన్‌ను అధిగమించి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందని అభిప్రాయపడ్డారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో భారతీయ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర పదాధికారులు, నీటిసంఘాల అధ్యక్షుల సదస్సులో ఆమె మాట్లాడారు. దేశంలో ఇప్పటికీ నూటికి 58 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. 70 శాతం మంది గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో ఉన్నారని పేర్కొన్నారు. పర్యావరణ మార్పులు రైతులపై ప్రభావం చూపుతున్నాయని.. వర్షపాతం చూసుకుని అధిక దిగుబడినిచ్చే విత్తనాలు ఎంచుకోవడం ఉత్తమమని వివరించారు. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు."కనీస మద్దతు ధరపై చట్టబద్ధత కష్టం. ఒకే పంటను వేర్వేరు రాష్ట్రాల్లో వేర్వేరు పరిస్థితుల మధ్య



పండించడమే దీనికి కారణం. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. విత్తనాలకు సంబంధించి కేంద్రప్రభుత్వం జీన్ బ్యాంకును ప్రారంభించింది. 100 వెనుకబడిన జిల్లాలపై ప్రత్యేకదృష్టి సారించి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తోంది. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రూ.3 లక్షల రుణ పరిమితిని రూ.5 లక్షలకు పెంచాం. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను 2006లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎందుకు అమలు చేయలేదు?" అని పురందేశ్వరి ప్రశ్నించారు.

# మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిద్ధమవుతున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు




కాకినాడ(రాయల్ జర్నలిజం)మే 14: ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు,కార్మికులు మే 20 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. కాకినాడ సుందరయ్య భవన్ లో సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.అర్బన్ పి.హెచ్.సి. ఉద్యోగుల నాయకుడు జివివి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషబాబ్జీ ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఏళ్ళ తరబడి ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఏనాటికైనా రెగ్యులర్ చేస్తారని ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఈలోపు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అయినా అమలు చేయాలని డిమాండు చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన లేబర్ కోడ్ ల వల్ల కార్మిక సంఘాలకే ప్రాధాన్యత లేకుండా పోతుందన్నారు. కార్మికులను కట్టుబానిసలుగా మార్చే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈనేపథ్యంలో కేంద్ర కార్మిక సంఘాలు, స్వంతంత్ర ఫెడరేషన్ లు మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కు పిలుపు ఇచ్చాయన్నారు. కాకినాడ నగరంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు,కార్మికులు కూడా సమ్మెలో పాల్గొని, సమ్మె రోజు ప్రదర్శన, సభలను జయప్రదం చేయాలన్నారు.ఈ సమావేశంలో వివిధ యూనియన్ల నాయకులు బి.శ్యామ్, ఎం.నాగేశ్వరరావు, మందపల్లి సూర్య ప్రకాష్, కొల్లి శ్రీనివాస్, ఆర్.లక్ష్మీనారాయణ, ఎం.వి. ప్రభాకరరావు, అనపర్తి ఏడుకొండలు లతో పాటు సిఐటియు నగర కన్వీనర్ మలక వెంకటరమణ, కో కన్వీనర్ పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# యువత సద్వినియోగం చేసుకోవాలి



పిఠాపురంరాయల్ జర్నలిజం)మే 14: పీఠాపురం గవర్నమెంట్ పొలిటెక్నిక్ కళాశాలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ హుబ్ ను బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..పాడా పీడీ ఎ చైత్రవర్షిణి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ బ్యుటీషియన్ కోర్సు ఇతర అంశాలపై శిక్షణ పొందుతున్న మహిళల మాట్లాడారు. శిక్షణ కాలం, కోర్సు వివరాలు అడిగి తెలుసకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఆసక్తి ఉన్న అంశాలపై శిక్షణ కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా వివిధ అంశాలపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎం.కొండలరావు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ మురళి పీఠాపురం తహసీల్దార్ గోపాలకృష్ణ ఇతర అధికారులు తదితరులు పొలగొన్నారు.

# కాకినాడ పట్టణంలో కార్డెన్ సర్చ్ ఆపరేషన్ - 23 మోటార్ సైకిళ్లు సీజ్



కాకినాడ రాయల్ జర్నలిజం)మే 14: కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్, ఐపిఎస్., వారి సూచనల మేరకు, కాకినాడ ఏ ఎస్ పి మనీష్ దేవరాజ్ పాటిల్, ఐ పి ఎస్., ఆదేశాల మేరకు, కాకినాడ రూరల్ ఇన్స్పెక్టర్ డి.ఎస్. చైతన్య కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున తిమ్మాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. తిమ్మాపురం జగనన్న కాలనీలో రికార్డు లేని 23 మోటార్ సైకిల్స్ ను గుర్తించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం ఇంచార్జ్ ఎస్ ఐ మూర్తి, ఇంద్రపాలెం ఎస్ ఐ వీరబాబు, గొల్లపాలెం ఎస్ ఐ మోహన్ మరియు సర్కిల్ పోలీస్ సిబ్బంది, క్యూ ఆర్ టీ సిబ్బంది పాల్గొన్నారు.

# వీధి నాటకం ద్వారా హెచ్.ఐ.వి.ఎయిడ్స్ పై అవగాహన



కాకినాడ రాయల్ జర్నలిజం)మే 14: రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సంస్థ, తాడేపల్లి,గుంటూరు జిల్లా వారు జిల్లా ఇంటిగ్రేటెడ్ స్ట్రాటాజీ ఫర్ హెచ్.ఐ.వి., ఎయిడ్స్, క్లస్టర్ కాకినాడ వారు సంయుక్తంగా 13 మే 2025 నుండి 29 మే 2025 వరకు కాళా జాతర బృందాలతో వీధి నాటకాల ద్వారా హెచ్.ఐ.వి.,ఎయిడ్స్ సుఖ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీరామ్ కాలనీ, పార్లోపేట, కాకినాడ, కాకినాడ. మండలం శ్రీరామ్ నగర్ గ్రామంలో వీది నాటకం ద్వారా హెచ్.ఐ.వి.,ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించాడు, హెచ్.ఐ.వి.,ఎయిడ్స్ సుఖవ్యాధులు రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి ,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగ సమాజంలో కలిసి జీవించాలీ, హచ్.ఐ.వి.,ఎయిడ్స్, సుఖవ్యాధులు క్షయ వ్యాధి సంభందం గూర్చి,సుఖ వ్యాధులు చికిత్స గూర్చి, కండోం ఉపయోగం గూర్చి ప్రజలలో అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమములో గ్రామ పెద్దలు,కెవిఆర్.శైలజ, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్, కాకినాడ జిల్లా,ఎ.బుజ్జి బాబు జిల్లా సూపెర్వైసోర్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మూగు రాజు,శైలజ,ఎఎన్ఎం, వరలక్ష్మి,ఎఎన్ఎం ఆశ

# తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా తాను అన్నివిధాలుగా అండగా ఉంటా

## తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ 'కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్'



కాకినాడ రూరలరాయల్ జర్నలిజంమే 14: కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం ఉప్పలంక గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్త సంగాని ప్రసాద్ కుటుంబం పై పలువురు గ్రామస్తులు దాడిచేసి గాయపరిచారు. తీవ్ర గాయాలతో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో చికిత్స పొంది డిస్చార్జ్ అయిన సంగాని ప్రసాద్ ను బుధవారం మొండి గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్ళి తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గ 'కో-కోఆర్డినేటర్ కటకంశెట్టి వెంకట ప్రభాకర్' పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అదేవిధంగా స్థానిక ఎస్సై తో మాట్లాడి ఈ దాడికి కారణమైన వారి పై తగిన చర్యలు తీసుకుని దోషులను కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. ఈ సంధర్భంగా కటకంశెట్టి బాబి మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన మార్కెట్ యార్డ్ రెడ్ క్రాస్ బిల్డింగ్ వద్ద సంగాని ప్రసాద్ రొయ్యలను ఎండబెట్టడం జరిగిందని, అదేగ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఆటోతో ఎండబెట్టిన రొయ్యలను తొక్కుకుంటూ పోవడం జరిగిందని, సంగాని ప్రసాద్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఇదేమిటని ప్రశ్నించగా అక్కడి నుండి వెళ్ళిపోయిన వారు మరుసటి రోజు మరికొంతమందిని తీసుకుని వచ్చి సంగాని ప్రసాద్ మరియు అతని భార్య చినతల్లి లను దారుణంగా కొట్టడం జరిగిందని తెలిపారు. దీనిపై పోలీసులు సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించడంతో పాటు బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉంటామని, ఇటువంటి దాడులకు పాల్పడితే అవతలి వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని తెలిపారు. నియోజకవర్గంలో మరల ఇటువంటివి పునరావృతం అయితే దాని పర్యావిసానాలు చాలా దారుణంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కరప మండల అధ్యక్షుడు దేవు వెంకన్న, కరప మాజీ ఎంపీపీ గుల్లిపల్లి శ్రీనివాస్, రాష్ట్ర గౌడ్ కార్పోరేషన్ డైరెక్టర్ మట్ట ప్రకాష్, దాసరి దొరబాబు, పెంటపాటి చక్రం, సంగాని తాతారావు, సంగాని వీరబాబు, సంగాని గంగాద్రి, సంగాని సింహాద్రి, సంగాని సీత, సంగాని పద్మావతి, మల్లాడి గోవిందమ్మ, మల్లాడి వీరబాబు, మల్లాడి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా సూర్య కళామందిరం నందు అన్నమయ్యచారులు 617వ జయంతోత్సవాలు



కాకినాడరాయల్ జర్నలిజంమే 14: కాకినాడ సినిమా రోడ్డు సరస్వతీ గానసభ సూర్య కళామందిర్ నందు పొన్నాడ వెంకట కామేశ్వరమ్మ శ్రీఅన్నమయ్య వెల్ఫేర్ సొసైటీ వారి సౌజన్యంతో పొన్నాడ శ్రీనివాస్ నేతృత్వంలో సోమవారం మే 12వ తేదీన సాయంత్రం 6:30 కి వాగ్గేయకారుడు శ్రీ అన్నమయ్య చారులు 617వ జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వరభారతి సంగీత సరస్వతి గాన కళానిధి పెద్దాడ సూర్య కుమారి వారి బృందం చే అన్నమయ్య కీర్తనాలు నిర్వహించినారు. ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం కృష్ణవేణి లోకేష్ బృందం చే నృత్య కార్యక్రమం జరిపించి, కాకినాడ గాంధీనగర్ పార్క్ స్వరఅభిషేకం పీవీవీ వీరభద్రరావు బృందం చే మ్యూజికల్ నైట్ ఘనంగా నిర్వహించారు.

# కరాటేతో ఆత్మవిశ్వాసం



కాకినాడ రాయల్ జర్నలిజంమే 14: ఆడపిల్లలపై వేధింపులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆకతాయిలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనేందుకు కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని మెడికల్ ఎడ్యుకేషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎం. రాఘవేంద్రరావు పేర్కొన్నారు. స్థానిక బోట్ క్లబ్ ఉద్యానవనంలో కరాటే పోటీలో విజేతలకు ప్రశంస పత్రాలు, మెడల్స్ పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఠాపురంలో ఇటీవల జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో ట్రైక్వాడో ఛాంపియన్షిప్ సబ్ జూనియర్స్ ,క్యాడెక్ట్ , జూనియర్స్ పోటీలలో బోటు క్లబ్ ఉద్యానవనంలో శిక్షణ నిస్తున్న మాస్టర్ దడాల సతీష్ సారధ్యంలో పెద్ద స్థాయిలో పురస్కారాలు అందుకోవడం అభినందనీయమని అన్నారు. చిన్నతనం నుంచి శారీరక వ్యాయామం చేయడం వలన దృఢంగా ఎదుగుతారని అన్నారు. ఈనాడు బాలల్లో ఒబెసిటీ అధికంగా ఉంటుందని దీనికి ప్రధాన కారణం శారీరక వ్యాయామం లోపించడమని డాక్టర్ రాఘవేంద్రరావు తెలిపారు. మాస్టర్ దడాల సతీష్ మాట్లాడుతూ తమ సంస్థ తరఫున కరాటే పోటీలలో పాల్గొన్న 14 మందికి స్వర్ణ, 13 రజిత, రెండు కాంశ్య పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసత్య దంత వైద్యశాల లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన..

# జాతీయ రూట్ కెనాల్ అప్రిసియేషన్ దినోత్సవం



కాకినాడ రాయల్ జర్నలిజంమే 14: ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ"జాతీయ రూట్ కెనాల్ అప్రిసియేషన్ డే 2005లో దంతవైద్యుడు డాక్టర్ క్రిస్ క్రామెర్ సృష్టించారని,పుచ్చిన దంతాల బాధాకరమైన మరియు అసౌకర్య లక్షణాలను తగ్గించడానికి రూట్ కెనాల్ ఒక అవసరమైన మరియు అత్యంత ప్రభావవంతమైన మార్గమని , పంటి నొప్పి, పెరిగిన సున్నితత్వం, దంతక్షయం యొక్క ఇతర సంకేతాలు వంటి లక్షణాలను అనుభవిస్తున్నట్లయితే, మీ పంటి లోపల బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ ఉన్నట్లనీ. ఈ ఇన్ఫెక్షన్‌ను తొలగించడానికి, మీ దంతవైద్యుడు రూట్ కెనాల్ వైద్యం చేస్తారనిఅన్నారు.. రూట్ కెనాల్ చికిత్స పిప్పు సోకిన లేదా తీవ్రంగా దెబ్బతిన్న పంటిని కాపాడుతుందని, మీ దంతవైద్యుడు పంటిని తొలగించాల్సిన అవసరం లేకుండా సమస్యను పరిష్కరించడానికి మరియు మీ లక్షణాలను తగ్గించడానికి అనుమతిస్తుందని తెలిపారు.డా శ్రీవల్లి మాట్లాడుతూ"రూట్ కెనాల్ వైద్య విధానం బాధాకరమైనవి కావని, దంతవైద్యులు ఆ ప్రాంతాన్ని తిమ్మిరి చేయడానికి స్థానిక అనస్థీషియాను ఉపయోగిస్తారని, తద్వారా ప్రక్రియ అంతటా సౌకర్యవంతంగా ఉంటుందని ,. చాలా మంది రోగులు స్వల్ప ఒత్తిడి లేదా కంపనాన్ని మాత్రమే అనుభవిస్తున్నారని, కానీ గణనీయమైన నొప్పి లేదని నివేదిస్తున్నారని. రూట్ కెనాల్ ఇన్ఫెక్షన్ లేదా క్షయం వల్ల కలిగే తీవ్రమైన పంటి నొప్పిని తగ్గిస్తుందని అన్నారు. దంతాలను తీసివేయకుండా కాపాడుకునే అద్భుతమైన వైద్య విధానమే రూట్ కెనాల్ అని అన్నారు.ఈ కార్యక్రమం లో డా యేరూష ,భవాని, ప్రజలు, పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతోనే విద్యా వికాసం



కాకినాడ రాయల్ జర్నలిజంమే 14 :గ్రంథాలయంలోని పుస్తకాలు చదివితే పిల్లల్లో క్రమశిక్షణ విలువలు పెంపొందుతాయని, ఉపాధ్యాయులు చేయలేని పనిని గ్రంథాలయం చేయగలుగుతుందని, సెల్ ఫోన్ కమ్మేసిన చీకటిని పుస్తకమే తొలగిస్తుందని లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు పాఠశాల విద్యార్థులకు వివరించారు. కాకినాడ వివేకానంద పార్క్ లోని గాంధీ నగర్ శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులలో భాగంగా బుధవారం నాడు పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, కథలు చెప్పడం, జనరల్ నాలెడ్జ్ తదితర అంశాల్లో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈనెల 15వ తేదీన గ్రంథాలయంలో జరుగుతున్న చిత్రలేఖనం, క్విజ్ పోటీల్లో విద్యార్థులు పాల్గొని విజేతలుగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ ఉపాధ్యాయులు టీ జయరాం, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ట్రంప్‌కు బిగ్ షాక్.. భారత్‌లో అకౌంట్ క్లోజ్..?



న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ తో పాకిస్థాన్ కే కాదు.. ప్రపంచ దేశాలకూ భారత్ షాక్ ఇచ్చింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా మే 7 నుంచి 11 వరకు జరిగిన ఈ భీకర పోరులో పాకిస్థాన్ ను భారత్ చావు దెబ్బ కొట్టింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 కీలక ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది భారత్. ఈ దాడిలో 100 మంది ఉగ్రవాదులు హతం అయ్యారు. ఆపరేషన్ సిందూర్ తో పాకిస్థాన్ వైమానిక, ఆర్మీ స్థావరాలపై దాడి చేసి తీవ్ర నష్టాన్ని మిగిల్చింది భారత ఆర్మీ. పాక్ లోని 12 కు పైగా మిలిటరీ స్థావరాలపై భారత్ దాడి చేసింది. దీంతో పాకిస్థాన్ ఎయిర్ ఫోర్స్ విభాగం 20 శాతం మేర మౌలిక వసతులను కోల్పోయినట్లు నివేదిక అందుతోంది.అయితే భారత్– పాకిస్థాన్ వ్యవహారంలోకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తలదూర్చారు. ఇరు దేశాలు కాల్పుల విరమణ అంగీకారానికి ఒప్పుకున్నాయని సామాజిక మాధ్యమమైన ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఇరు దేశాలతో తనకు సత్సంబంధాలు ఉన్నట్లు.. యుద్ధం ఆపితే భారత్– పాకిస్థాన్ తో వ్యాపార బంధాలు మరింత పెంచేందుకు అమెరికా ముందుంటుందని ట్రంప్ చెప్పుకొచ్చారు.తాజాగా సౌదీ అరేబియా టూర్ చేపట్టారు ట్రంప్. అక్కడ కూడా తన వైఖరిని ప్రదర్శించారు. భారత్– పాకిస్తాన్ మధ్య యుద్ధం ఆగిపోవడానికి తానే కారణం అని డొనాల్డ్ ట్రంప్ ఇదివరకే ప్రకటించారు. యుద్ధాన్ని కొనసాగించితే తీవ్ర పరిణామాలను ఎదుర్కొనాల్సి ఉంటుందని తాను హెచ్చరించానని, దీనితో ఈ రెండు దేశాలు కూడా యుద్ధ విరమణ ప్రకటించాయని ఆయన చెప్పుకొచ్చారు. ఇలా మీడియా కాన్ఫరెన్స్ పెట్టిన ప్రతిసారీ ట్రంప్ ఇదే ప్రస్తావిస్తూ వస్తున్నారు.అయితే ట్రంప్ వైఖరిపై భారత్ మౌనంగా ఉంటూ వస్తోంది. ప్రధాని మోదీ సైతం ఇటీవల జాతినుద్దేశించి రెండు సార్లు ప్రసగించారు. ఎక్కడా ట్రంప్ మాట ఎత్తలేదు. దీంతో దేశవ్యాప్తంగా ట్రంప్ వ్యవహారంపై ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ట్రంప్ వైఖరిని ఖండించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇదే విషయంపై భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ మాట్లాడుతూ.. భారత దాడిని తట్టుకోలేకనే పాకిస్థాన్ కాళ్లబేరానికి వచ్చిందని అన్నారు.పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను తమకు అప్పగించడమే పాకిస్థాన్ ముందు ఉన్న ఏకైక జవాబు అని భారత్ తేల్చి చెబుతోంది. కాశ్మీర్ అనేది ఇరు దేశాల అంతర్గత విషయమని అమెరికానే కాదు వేరే ఏ దేశం దూరినా తాము వెనకడుగు వేయబోమని చెబుతోంది. వందల ఏళ్ల కాశ్మీర్ సమస్యకు తాము సమాధానం చెబుతామని ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు భారత్ ఈ విధంగా కౌంటర్ ఇచ్చింది. అంతేకాక అమెరికాతో వాణిజ్య పరమైన చర్చలకు కూడా కొద్దిరోజులు బ్రేక్ ఇవ్వాలన్న ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.

# సోఫియా ఖురేషీ ఉగ్రవాదుల సోదరి..ఆమె మతం కూడా అదే..బీజేపీ మంత్రి సంచలన కామెంట్స్



న్యూఢిల్లీ : ఏప్రిల్ 22న పహల్గామ్‌లో ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది టూరిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా మతం అడిగి మరి హిందువులపై కాల్పులు జరిపారు ఉగ్రవాదులు.ప్రకృతి ఒడిలో సేద తీరాలని వచ్చిన ఆ 26 మంది ఊహించని రీతిలో మృత్యు ఒడికి చేరుకున్నారు. వారి ఆనందపు కేరింతలు కాస్తా ఆర్తనాదాలుగా మారి, ఆ లోయంతా విషాద ఛాయలు అలముకున్నాయి.పహల్గామ్‌లో జరిగిన భయానక ఉగ్రదాడిలో దాదాపు 26 మంది మరణించారు.దీనికి ప్రతిచర్యగా భారత ప్రభుత్వం పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులపై దాడి చేయడం, ఆ తర్వాత భారత్‌పై పాక్ ఎదురుదాడి చేయడం జరిగింది. పాక్ ఆర్మీకి భారత్ గట్టిగానే బుద్ధి చెప్పింది. మొత్తానికి అమెరికా అధ్యక్షుడు సూచనతో ఇరు దేశాలు కూడా కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించాయి.ఉగ్రవాదులు భారత మహిళల నూదట బొట్టు చెరిపివేయడంతో ఆపరేషన్ సిందూర్ పేరిట ఉగ్రవాదుల వేరివేతకు శ్రీకారం చూట్టింది. విచిత్రంగా ఈ ఆపరేషన్ నిర్వహించే బాధ్యతను మహిళా అధికారులకే అప్పగించింది భారత ప్రభుత్వం.కల్నల్ సోఫియా ఖురేషి ,వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ అనే ఇద్దరు మహిళా అధికారులు ఈ ఆపరేషన్ సిందూర్‌ను ముందుండి నడిపారు.వీరిద్దరి పక్కనే విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ కూడా ఉన్నారు.భారత్ విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మీడియా ముందు వివరాలు వెల్లడించారు. ఈ ముగ్గురిపై భారత ప్రజలు ప్రశంసలు కురించారు. అయితే తాజాగా ఓ బీజేపీ మంత్రి కల్నల్ సోఫియా ఖురేషీ మతంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.బీజేపీ మంత్రి విజయ్ షా ఓ సమావేశంలో మాట్లాడు తూ..ఉగ్రవాదులు మన సోదరీమణులు సిందూరం తుడిచేసి పారిపోయారు. మనం వారిపై ఆపరేషన్ సిందూర్ చేపట్టి వాళ్లకు గట్టిగా బుద్ధి చెప్పామని ఆయన తెలిపారు. ఆయన సందర్భంగా కల్నల్ సోఫియా ఖురేషీ మతం గురించి ప్రస్తావించారు.వాళ్ల మతానికి చెందిన సోదరి కల్నల్ ఖురేషితోనే వాళ్లకు బుద్ధి చెప్పించామని వివాదాస్పద కామెంట్స్ చేశారు. మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.సోఫియా మతం గురించి మాట్లాడటం, ఆమె టెర్రరిస్టులకు సోదరి అని సంభోధించడం ఏంటని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.వెంటనే ఆయనను తన పదవికి రాజకీమా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.మరోవైపు బీజేపీ నాయకులు కూడా మంత్రి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మరి మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలపై బీజేపీ అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# కెనాడా విదేశాంగ శాఖ మంత్రిగా భారత సంతతి మహిళ నియామకం.. ఇంతకీ ఎవరీ అనితా ఆనంద్?



న్యూఢిల్లీ : కెనడాలో 2025లో జరిగిన ఫెడరల్ ఎన్నికల్లో మరోమారు లిబరల్ పార్టీ విజయం సాధించింది. దీంతో ఆ పార్టీ అధినేత మార్క్ కార్నీ మరోసారి ప్రధన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆయన తన మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో భాగంగా భారత సంతతికి చెందిన అనితా ఆనంద్‌ను దేశ విదేశాంగ మంత్రిగా నియమించారు. ఇది కెనడియన్ రాజకీయాల్లో భారత్ డయాస్పోరాను ప్రతిబింబిస్తుంది. భారత్ మూలాలు కలిగిన అనితా ఆనంద్.. మెలానీ జోలీ స్థానంలో కెనడా విదేశాంగ మంత్రిత్వ శాఖ బాధ్యతలు స్వీకరించారు. గతంలో మెలానీ జోలీ ఆశాఖ బాధ్యతలు నిర్వహించారు. అనితా అనంద్ గతంలో రక్షణ మంత్రిగా పనిచేశారు. అలాగే ఇతర కీలక మంత్రిత్వ శాఖలను కూడా నిర్వహించారు. అనితా ఆనంద్ నియామకంతో భారత సంతతికి చెందిన కెనడియన్లు ఆ దేశ ప్రభుత్వంలో కీలక పాత్రలు పోషించే పరంపర కొనసాగినట్లైంది.కెనడా లిబరల్ పార్టీకి చెందిన సీనియర్ సభ్యురాలు అనితా ఆనంద్ (58) ప్రమాణ స్వీకార సమయంలో హిందూ గ్రంథం భగవద్గీతపై తన చేతిని ఉంచి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సంప్రదాయాన్ని ఆమె మునుపటి క్యాబినెట్ నియామకాలలో కూడా అనుసరించారు. ప్రమాణ స్వీకారం అనందరం అనితా ఆనంద్ ట్వీట్‌చేశారు. అందులో కెనడా విదేశాంగ మంత్రిగా ఎంపిక కావడం గౌరవంగా భావిస్తున్నాను. కెనడియన్లకు సురక్షితమైన, న్యాయమైన ప్రపంచాన్ని నిర్మించడానికి, అందించడానికి ప్రధాన మంత్రి మార్క్ కార్నీ మా బృందంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానంటూ పోస్టులో పేర్కొన్నారు.తమిళ, పంజాబీ మూలాలున్న అనితా ఆనంద్ కెనడాలోని నోవాస్కోటియాలోని కెంట్‌విల్లేలో 1967 మే 20ర జన్మించారు. తల్లి సరోజ్ దౌలత్‌రామ్ అనస్తీషియాలజిస్ట్. తండ్రి సుందరం వివేక్ జనరల్ సర్జన్. తల్లి పంజాబ్ కాగా, తండ్రి తమిళనాడు వాసులు. ఈ దంపతుల ముగ్గురు సంతానంలో పెద్దమ్మాయి అనిత. ఈమెకు గీత, సోనియా అనే ఇద్దరు చెల్లెల్లు ఉన్నారు. 1985లో 18 ఏళ్ల వయసులో ఆనంద్ ఆనంద్ ఒంటారియోకు వెళ్లారు. అక్కడ ఆమె రాజకీయ శాస్త్రంలో అకడమిక్ డిగ్రీని అభ్యసించారు. ఆ తరువాత ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ (ఆనర్స్) పూర్తి చేశారు. ఆ తర్వాత ఆమె డల్హౌసీ విశ్వవిద్యాలయం, టొరంటో విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో బ్యాచిలర్, మాస్టర్స్ డిగ్రీని పూర్తి చేశారు. అనంతరం చాలా యేళ్లు లాయర్‌గా అనితా ఆనంద్ కెరీర్ కొనసాగించారు.అనితా ఆనంద్.. 1995లో కెనడియన్ న్యాయవాది, వ్యాపార కార్యనిర్వాహకుడు అయిన జాన్ నోల్టన్‌ను వివాహం చేసుకున్నారు. వారికి నలుగురు పిల్లలు. వీరు ప్రస్తుతం ఓక్‌విల్లేలో నివసిస్తున్నారు. 2019లో కెనడా ఫెడరల్ క్యాబినెట్‌లో పనిచేసిన మొదటి హిందూ మహిళగా అనితా ఆనంద్ ప్రసిద్ధి చెందారు. 2019 నుంచి 2021 వరకు పబ్లిక్ సర్వీసెస్, ప్రొక్యూర్‌మెంట్ మినిస్టర్‌గా పనిచేశారు. ముఖ్యంగా కెనడా రక్షణ మంత్రిగా ఉన్న సమయంలో ఉక్రెయిన్‌కు ఆర్థిక ప్యాకేజీని ప్రకటించారు. సాయుధ దళాల్లో లైంగిక వేధింపుల్ని అరికట్టి కొత్త సంస్కరణలు తీసుకొచ్చినందుకుగానూ పలు పురస్కారాలు అందుకున్నారు. ఆమె క్రమశిక్షణ విధానానికిగానూ ప్రశంసలు అందుకున్నారు. అనితా అనంద్ దక్కిన ఈ అరుదైన ఘనతకు కేంద్ర మంత్రి డాక్టర్ జైశంఖర్ తోపాటు పలువురు భారతీయ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# ఎరక్కపోయి ఇరుక్కుపోయిన బెబ్బులి.. టెరిటోరియల్ ఫైట్‌లో టైగర్ 'బ్రహ్మ' మృతి!



హైదరాబాద్: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సరిహద్దు జిల్లా చంద్రపూర్‌ను బెబ్బులిలు హైటెన్షన్‌కు గురి చేస్తున్నాయి. ఆవాసం కోసం అలుపెరుగని ప్రయాణం చేస్తూ.. అడ్డొచ్చిన మనుషులపై దాడులు చేస్తూ రక్తం తాగుతున్నాయి. మరో వైపు తోటి పులులపై సైతం విరుచుకుపడుతూ పంజా విసురుతున్నాయి. చంద్రపూర్ జిల్లాలోని తడోబా అందేరి అభయారణ్యంలో చోటు చేసుకున్న రెండు వేరు వేరు ఘటనల్లో ఓ బెబ్బులి హతమవగా.. మరో కిల్లర్ టైగర్ బోనుకు చిక్కింది. ఇంకో బెబ్బులి తీవ్రగాయాలతో పర్యాటకుల కంట పడింది. వరుస దాడులు ఆవాసం కోసం ఘర్షణలు తడోబా అభయార ణ్యంలో సర్వసాదరణంగా మారిపోయాయి. మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లా తడోబా అభయారణ్యంలోని రాందేగి అటవీ ప్రాంతంలో మంగళవారం(మే 13) రెండు పులుల మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో ఒకటి మృతి చెందగా, మరొకటి తీవ్రంగా గాయపడింది. గాయపడిన పులి పర్యాటకుల కంటపడటంతో టెరిటోరియల్ సమాచారం బయటకు పొక్కింది. వివరాల్లోకి వెళితే.. రాందేగి అటవీ ప్రాంతంలో చోటా మట్కా, నీలికన్నుల నయనతార అనే రెండు పులులు కొద్దికాలంగా పర్యాటకులను కనువిందు చేస్తున్నాయి. వీరభద్ర, బ్రహ్మ అనే రెండు పులులు తాజాగా ఈ క్షేత్రంలోకి ఆవాసం కోసం వలస వచ్చాయి.ఈ నాలుగు పులుల మధ్య ఆవాసం కోసం కొన్ని రోజులుగా ఘర్షణ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే శనివారం(మే 10) ఉదయం ప్రాంతంలో బ్రహ్మ అనే పులికి చోటా మట్కా అనే పులి ఎదురు పడింది. ఇంకేముంది రెండు పులులు బద్ద శత్రువుల్లా భీకర పోరుకు దిగాయి. ఈ ఘర్షణలో తీవ్రగాయాలపాలైన బ్రహ్మ అనే వలస పులి చనిపోయింది. ఈ ఘర్షణలో గాయాల పాలైన చోటా మట్కా అనే పులి ప్రాణాలతో బయటపడింది. అలా బయటపడ్డ చోటా మట్కా మంగళవారం పర్యాటకుల కంటపడింది. దీంతో గాయాలపాలైన పులి సంచారాన్ని కెమెరాలో బంధించారు పర్యాటకులు. స్థానిక అటవీ శాఖ అదికారులకు ఈ విషయాన్ని తెలియజేశారు.రంగంలోకి దిగిన అటవీ శాఖ అధికారులు.. చోటా మట్కా కోసం గాలింపు చేపట్టారు. సరిగ్గా అదే సమయంలో పులి కళేబరం అటవీ శాఖ అధికారులకు కనిపించింది. దాని పాదముద్రల ఆధారంగా బ్రహ్మ అనే పులిగా గుర్తించి పంచనామా నిర్వహించి ఖననం చేశారు. గాయపడ్డ దాన్ని పట్టుకునేందుకు గాలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కాగా, చోటా మట్కా అనే పులి గతంలో తన క్షేత్రంలోకి వచ్చిన భజరంగ్, మోగ్లి అనే మరో రెండు పులులను హతమార్చినట్టు అటవీ శాఖ అదికారులు తెలిపారు.మరోవైపు ఇదే జిల్లాలోని సిందెవాహి తాలుకా డోంగర్గావ్ అటవీ క్షేత్రంలో తునికాకు కూలీల ప్రాణాలు తీస్తున్న కిల్లర్ టైగర్ ను రెస్క్యూ చేసి బంధించారు అటవీశాఖ అధికారులు. చంద్రపూర్ జిల్లాలోని సిందెవాహి తాలుకా డోంగర్గావ్ అటవీ క్షేత్రంలో ఐదుగురు మహిళలను హతమార్చిన కిల్లర్ టైగర్‌ను రెస్క్యూ ఆపరేషన్ చేపట్టి బంధించారు మహారాష్ట్ర అటవీ అధికారులు. మే నెల 10వ తేదీన తునికాకు సేకరణకు వెళ్లిన ముగ్గురు మహిళలపై దాడి చేసి హతమార్చింది. మ్యాన్ ఈటర్ డోంగర్గావ్ అటవీ ప్రాంతంలో పులి కదలికలను గమనించి మత్తు ఇంజక్షన్ ఇచ్చి పట్టుకున్నారు చంద్రపూర్ రెస్క్యూ టీం. బోనుకు చిక్కిన కిల్లర్ టైగర్ నాలుగు రోజుల్లోనే ఐదుగురిపై పంజా విసిరినట్టు గుర్తించారు.ఈ పులి దాడిలో ఈ నెల 10న చంద్రాపూర్ జిల్లా సిందెవాహి తాలూకా మెండ మాల గ్రామం చార్గావ్ అటవీ క్షేత్ర పరిధిలో ఓ చెరువు సమీపంలో కొంత చౌదరి(65), శుభాంగి చౌదరి(28), రేఖాసిందే(51) అనే ముగ్గురు కూలీలను తన పిల్లలతో కలిసి దాడి చేసి చంపింది ఈ మ్యాన్ ఈటర్. మరుసటి రోజు ఈనెల 11న మూల్ తాలుకా నాగోడ గ్రామానికి చెందిన విమల షిండే (64) అనే మహిళపై దాడి చేసి హతమార్చింది. వరుస దాడులతో బెంబెలెత్తిస్తున్న మ్యాన్ ఈటర్ ను పట్టుకునేందుకు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టిన మహారాష్ట్ర అటవీ శాఖ ఎట్టకేలకు సక్సెస్ అయింది. తడోబా అందేరి, సిందెవాహి అభయారణ్యంలో పులుల సంఖ్య పెరగడంతోనే ఈ దాడులు జరుగుతున్నట్టుగా తెలుస్తోంది.

# ఉద్యోగులకు షాక్ ఇచ్చిన మైక్రోసాఫ్ట్: ఒకేసారి 6800 మందిని ఇంటికి !




హైదరాబాద్: టెక్ రంగాన్ని ఉద్యోగాల తొలగిపులు పట్టిపీడిస్తున్నాయి. ఈ ఏడాది మొదటి నుంచే చాల కంపెనీలు ఇప్పటివరకు వేల మందిని ఇంటికి పంపాయి. ఈ తరుణంలోనే తాజాగా మైక్రోసాఫ్ట్ మరోసారి తొలగింపులు చేపట్టింది. ఈసారి ఏకంగా 6800 మందికి పైగా ఉద్యోగులు తొలగించనుంది. ఈ తొలగింపుల ప్రభావం ప్రతి స్థాయిలో, ప్రతి టీంలో ఇంకా ప్రతి చోట ఉన్న ఉద్యోగుల పై పడనుంది.మైక్రోసాఫ్ట్ భారీ తొలగింపులు ఎందుకు చేస్తుందంటే : వేగంగా మారుతున్న మార్కెట్‌లో విజయవంతంగా కొనసాగాలంటే మార్పులు చేయడం కంపెనీకి ముఖ్యమని మైక్రోసాఫ్ట్ ప్రతినిధి అన్నారు.అలాగే ఈసారి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులలో దాదాపు 3 శాతం మందిని తొలగించనున్నారు. ప్రస్తుతం మైక్రోసాఫ్ట్‌లో దాదాపు 2.28 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. అయితే 2023 సంవత్సరం తర్వాత మైక్రోసాఫ్ట్‌లో ఇదే అతిపెద్ద తొలగింపులు. 2023 సంవత్సరంలో చూస్తే కంపెనీ దాదాపు 10 వేల మంది ఉద్యోగుల కోత విధించింది. జచీదీజ నివేదిక ప్రకారం, ఈ తొలగింపులు పనితీరు ఆధారంగా లేవు. కానీ కంపెనీలో పెద్ద మార్పుల్లో భాగంగా ఈ తొలగింపులు జరిగాయని మైక్రోసాఫ్ట్ ప్రతినిధి జచీదీజకి తెలిపారు.మైక్రోసాఫ్ట్‌లో తొలగింపులు జరగడానికి ఇదే కారణం: ఈ తోలగింపులు ఏ పోస్టులు లేదా ఏ విభాగాలపై ప్రభావం చూపుతాయో మైక్రోసాఫ్ట్ పేర్కొననప్పటికీ ూ×, క్లౌడ్ కంప్యూటింగ్ ఇంకా మారుతున్న కస్టమర్ డిమాండ్ల ప్రభావంతో వేగంగా మారుతున్న మార్కెట్‌లో చురుగ్గా ఇంకా పోటీతత్వంతో ఉండటానికి దీర్ఘకాలిక వ్యూహంలో భాగమని తెలిపింది.%టెక్ పరిశ్రమలో వరుసగా ఉద్యోగుల తొలగింపులు ఎదుర్కొంటున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల తొలగింపు వార్త వచ్చింది. గత వారం సైబర్ సెక్యూరిటీ సంస్థ క్రౌడ్‌స్ట్రైక్ కూడా కంపెనీ ఉద్యోగులలో 5% మందిని తొలగించనున్నట్లు ప్రకటించింది. లాభదాయకమైన టెక్ దిగ్గజాలు కూడా మారుతున్న వ్యాపార పరిస్థితులకు అనుగుణంగా ఉద్యోగుల సంఖ్యను ఎలా సర్దుబాటు చేసుకుంటున్నాయో హైలైట్ చేసింది. ఇక మైక్రోసాఫ్ట్ గురించి చెప్పాలంటే ఉద్యోగుల తొలగింపులు ఉన్నప్పటికీ కంపెనీ ఆర్థికంగా బలంగా ఉంది. ఏప్రిల్‌తో ముగిసిన త్రైమాసికంలో మైక్రోసాఫ్ట్ నికర ఆదాయం వ25.8 బిలియన్లు.మైక్రోసాఫ్ట్ షేర్లు గత సోమవారం చూస్తే వ449.26 వద్ద ట్రేడవుతున్నాయి, అయితే ఈ సంవత్సరంలో ఇప్పటివరకు అత్యధిక ధర. గత ఏడాది జూలైలో షేర్ల ధర రికార్డు గరిష్ట స్థాయి వ467.56 వద్ద ముగిసింది. మీడియా నివేదికల నుండి అందిన సమాచారం ప్రకారం, తొలగించనున్న ఉద్యోగులందరినీ 2 సంవత్సరాలలోపు తిరిగి నియమించకూ డదని కంపెనీ ఒక పరిమితి కూడా విధించింది. మైక్రోసాఫ్ట్ 1975 సంవత్సరంలో ప్రారంభించగా, (యునైటెడ్ స్టేట్స్) ఆధారిత కంపెనీ. ఈ కంపెనీ ప్రారంభించి 50 సంవత్సరాలు పూర్తి కావొస్తుంది. నేడు, మైక్రోసాఫ్ట్ ప్రపంచంలోని అతిపెద్ద టెక్నాలజీ కంపెనీలలో ఒకటిగా ఉంది.

# ఎన్నాళ్లకెన్నాళ్లకు.. హైదరాబాద్‌లో ఈ ఫ్లైఓవర్‌కు మహర్దశ.. ట్రాఫిక్ సమస్య లేకుండా వెళ్లిపోవచ్చు..



హైదరాబాద్: బేగంపేట ఫ్లైఓవర్ వద్ద తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి బల్దియా రూ.14.6 కోట్లతో మరమ్మతులు చేపట్టనుంది. ఈ మేరకు టెండరు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అలాగే.. కంటోన్మెంట్‌లోని ఆర్.కె.పురం ఆర్వోబీ మరమ్మతులకు కూడా టెండరు నోటిఫికేషన్ జారీ చేయబడింది. ఈ రెండు పనులను ఏడాదిన్నరలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పనులు జరుగుతున్న సమయంలో వంతెనపై వాహనాల రాకపోకలు నిలిపివేయాల్సి ఉంటుంది.. కాబట్టి ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాల్సి ఉంటుంది.బేగంపేట ఫ్లైఓవర్ వద్ద తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి.. బల్దియా రూ.14.6 కోట్లతో మరమ్మతులు చేపట్టనుంది. ఈ మేరకు ప్రాజెక్టుల విభాగం టెండరు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీంతోపాటు.. కంటోన్మెంట్‌లోని ఆర్.కె.పురం ఆర్వోబీ మరమ్మతులకు కూడా టెండరు నోటిఫికేషన్ జారీ చేయబడింది. ఈ రెండు పనులను ఏడాదిన్నరలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పనులు జరుగుతున్న సమయంలో వంతెనపై వాహనాల రాకపోకలు నిలిపివేయాల్సి ఉంటుంది.. కాబట్టి ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాల్సి వస్తుంది.బేగంపేట రైల్వే స్టేషన్ వద్ద ఈ ఫ్లైఓవర్‌కు 1980లో అప్పటి ముఖ్యమంత్రి టి. అంజయ్య శంకుస్థాపన చేశారు. ఇది మూడు సంవత్సరాలలో పూర్తయింది. సికింద్రాబాద్ , బేగంపేట మధ్య ప్రయాణ సౌలభ్యం పెరిగినప్పటికీ.. రద్దీ రోజురోజుకూ పెరగడంతో కొన్ని సంవత్సరాల తర్వాత పాత సీఎం క్యాంపు కార్యాలయం నుండి ఆర్వోబీని అనుసంధానం చేస్తూ మరొక వంతెనను నిర్మించారు. అయితే.. 40 సంవత్సరాల నాటి పిల్లర్ల మధ్య స్లాబుల అంచులు దెబ్బతినడం, స్లాబుల మధ్య దూరం పెరగడం .. పిల్లర్లపై బేరింగులు దెబ్బతినడంతో వంతెన ప్రమాదకరంగా మారింది. బేరింగులను మార్చి స్లాబులు.. గడ్డర్లను సరిచేస్తారు, అలాగే ఇంజెక్షన్ విధానంలో ఫైన్ సిమెంటును దెబ్బతిన్న కాంక్రీటు దిమ్మెల్లోకి పంపి మైక్రో కాంక్రీటింగ్‌తో పగుళ్లకు మరమ్మతులు చేస్తారు.బేగంపేట ఆర్వోబీ కింద రెండు నిరాశ్రయుల కేంద్రాలు ఉన్నాయి.. వాటిలో దాదాపు 200 మంది ఆశ్రయం పొందుతున్నారు. మరమ్మతుల సమయంలో వారిని ఇతర కేంద్రాలకు తరలించాలని కోరుతూ బల్దియా ఇంజనీర్లు అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (యుసిడి) అధికారులకు లేఖ రాశారు. రెండేళ్లపాటు ఆ కేంద్రాలను ఇతర ప్రాంతాల్లో నిర్వహించడం లేదా పూర్తిగా తొలగించే మార్గాలను జిహెచ్ఎంసి పరిశీలిస్తోంది.ఈసిఐఎల్ , సైనిక్‌పురిని కంటోన్మెంట్‌తో కలిపే ఆర్.కె.పురం ఆర్వోబీ కూడా చాలా సంవత్సరాల క్రితం నిర్మించినదే. పగుళ్ల , స్లాబుల మధ్య దూరం పెరగడంతో వాహనాల రాకపోకలకు సమస్యగా మారింది. లాలాపేట, అడిక్‌మెట్ ఆర్వోబీల మాదిరిగానే ఆర్.కె.పురం ఆర్వోబీకి కూడా రూ.4.6 కోట్లతో మరమ్మతులు నిర్వహిస్తామని జిహెచ్ఎంసి అధికారులు తెలిపారు. ఈ మరమ్మత్తులు పూర్తయితే.. ఈ ప్రాంతాలలో వాహనాల రాకపోకలు సురక్షితంగా.. సజావుగా సాగుతాయని భావిస్తున్నారు.

# మీకు దిక్కున్న చోట చెప్పుకోండి.. భారత్ క్షిపణి దాడుల్లో పాక్‌కు అంచనాలను మించిన నష్టం..!

న్యూఢిల్లీ : మే 10న పాకిస్తాన్‌లోని 11 వైమానిక స్థావరాలపై భారతదేశం జరిపిన దాడిలో పాకిస్తాన్ వైమానిక దళ ఆస్తులు 20% ధ్వంసమయ్యాయని, ఒక స్క్వాడ్రన్ నాయకుడు సహా 50 మందికి పైగా వ్యక్తులు మరణించారు. ఈ దాడులు ప్రధాన మందుగుండు సామగ్రి డిపోలు, సర్గోధా, భోలారి వంటి కీలకమైన వైమానిక స్థావరాలను లక్ష్యంగా జరిగినట్లు భారత వాయు సేన ప్రకటించింది. ఇక్కడ %ఖీ-16, జీఖీ%-17 యుద్ధ విమానాలు ఉన్నాయి. ఫలితంగా, పాకిస్తాన్ వైమానిక దళ మౌలిక సదుపాయాలలో దాదాపు 20% ధ్వంసమయ్యాయి. భోలారి వైమానిక స్థావరంపై జరిగిన దాడిలో మరణించిన వారిలో స్క్వాడ్రన్ లీడర్ ఉస్మాన్ యూసుఫ్ సహా మరో నలుగురు వైమానిక సిబ్బంది ఉన్నారు.ఆపరేషన్ సింధూర్ కొనసాగుతోందని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ స్పష్టం చేసింది. అప్పగించిన పనిని విజయవంతంగా నిర్వహించామని %×ూఖీ% తెలిపింది. కచ్చితత్వం, నైపుణ్యంతో ఆపరేషన్ నిర్వహించినట్లు వాయుసేన ప్రకటించింది. ఎంతో సావధానంగా, జాగ్రత్తగా ఆపరేషన్ నిర్వహించినట్లు %×ూఖీ% వివరించింది. దేశ లక్ష్యాలకు అనుగుణంగా ఆపరేషన్ చేపట్టామని పేర్కొంది. తప్పుడు సమాచారాన్ని నమ్మొద్దని %×ూఖీ% విజ్ఞప్తి చేసింది. ఎయిర్‌ఫోర్స్ చెప్పిన పూర్తి వివరాలు ప్రాధాన్యత సంతరించుకుంది."మే 9-10 తేదీలలో, భారతదేశం ఒకే ఆపరేషన్‌లో అణ్వాయుధ దేశానికి చెందిన 11 వైమానిక స్థావరాలపై దాడి చేసి, పాకిస్తాన్ వైమానిక దళ ఆస్తులలో 20% ధ్వంసం చేసిన మొదటి దేశంగా భారత్ అవతరించింది. భోలారి వైమానిక స్థావరంలో స్క్వాడ్రన్ లీడర్ ఉస్మాన్ యూసుఫ్ ప్రాణాలు కోల్పోయాడు. కీలకమైన యుద్ధ విమానాల ధ్వంసంతో సహా అధిక ప్రాణనష్టం సంభవించింది" అని భారత వర్గాలు తెలిపాయి.మే 7న పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద ప్రధాన కార్యాలయాలపై జరిగిన దాడులలో ఆపరేషన్ సిందూర్‌లో 100 మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని ప్రధాని నరేంద్ర మోదీ అంతకుముందు అన్నారు. ఆ తర్వాత మే 10న, కేవలం మూడు గంటల వ్యవధిలో, నూర్ ఖాన్, రఫీకి, మురిద్, సుక్కుర్, సియాల్‌కోట్, పస్రూర్, చునియన్, సర్గోధా, స్కర్డు, భోలారి, జాకోబాబాద్‌తో సహా 11 సైనిక స్థావరాలను భారతదేశం లక్ష్యంగా చేసుకుంది. జాకోబాబాద్‌లోని షాబాజ్ వైమానిక స్థావరం, భోలారి ఎయిర్‌బేస్‌పై దాడులకు ముందు, తరువాత ఉపగ్రహ చిత్రాలు విధ్వంసం స్థాయిని స్పష్టంగా తెలియజేస్తున్నాయి.అలాగే, కరాచీలోని మాలిర్ కంటోన్మెంట్ వద్ద ఉన్న ఉపరితలం నుండి గగనతలానికి లక్ష్యాలను ఛేదించే క్షిపణి స్థావరాన్ని భారత వైమానిక దళం ధ్వంసం చేసిందని భారత వాయు సేన ప్రకటించింది. పాకిస్తాన్ దురాక్రమణకు భారతదేశం క్రమ పద్ధతిగా చేసిన ప్రతిస్పందనలో భాగంగా.. అంటే, డ్రోన్, క్షిపణి దాడులు, సరిహద్దు వెంబడి చిన్న ఆయుధాల కాల్పులు, ఫిరంగి దాడులను కరాచీలోని మాలిర్ కంటోన్మెంట్‌లోని ఉపరితలం నుండి గగనతల క్షిపణి స్థావరంతో సహా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు ఎయిర్‌ఫోర్స్ తెలిపింది.మాలిర్ కంటోన్మెంట్ అనేది కాచి నుండి 35 కి.మీ దూరంలో ఉన్న ఒక సైనిక స్థావరం. ఇది పాకిస్తాన్ రక్షణకు వ్యూహాత్మక ప్రాముఖ్యత కలిగిన ప్రాంతం. %×ూఖీ% లాహోర్‌లోని ఒక రాడార్ సైట్‌ను, పాకిస్తాన్ పంజాబ్ ప్రావిన్స్‌లోని గుజ్రాన్‌వాలాకు దగ్గరగా ఉన్న మరొకదాన్ని కూడా లక్ష్యంగా చేసుకుంది. భారత నావికాదళం ఆపరేషన్ సిందూర్‌లో తన పాత్రను ధృవీకరించిన రోజే కరాచీలోని పాకిస్తాన్ సైనిక స్థావరాలపై భారత దళాలు దాడి చేసినట్లు ధ్రువీకరించింది. ఈ దాడిని పాకిస్తాన్‌లోని లోతైన రాజ్యంతో భారతదేశం ముడిపెట్టింది.

# రేషన్ కార్డులు వచ్చేశాయ్.. మీకు మంజూరైందా..? సింపుల్‌గా తెలుసుకోండి ఇలా..



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాతో పాటు రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది. మీ సేవా కేంద్రాలు, ప్రజా పాలన కార్యక్రమాలు, గ్రామ సభలు , కుల గణన సర్వేల ద్వారా వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఈ కార్డులను మంజూరు చేస్తున్నారు. లబ్ధిదారులు ఈ కార్డుల ద్వారా చౌక ధరల దుకాణాల నుండి రేషన్ సరుకులు పొందవచ్చు. పాత, కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన సమాచారాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రారంభించిన వెబ్ పోర్టల్ ద్వారా సులభంగా పొందవచ్చు.తెలంగాణ ప్రభుత్వం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాతో పాటు రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసింది. మేడ్చల్ జిల్లా పరిధిలో 818 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్డుల ద్వారా లబ్ధిదారులు చౌక ధరల దుకాణాల (రేషన్ షాపు) నుండి మే 15 వరకు బియ్యం పొందవచ్చు. ఆధార్ నంబర్ ఉన్నవారు అధికారిక వెబ్‌సైట్‌లో తమ కార్డు వివరాలను చెక్ చేసుకుని రేషన్ బియ్యం తీసుకోవచ్చు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవా కేంద్రాలు, ప్రజా పాలన కార్యక్రమాలు, గ్రామ సభలు మరియు కుల గణన సర్వేల ద్వారా వచ్చిన దరఖాస్తుల ఆధారంగా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తున్నారు. అంతేకాకుండా, ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పుల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో చాలా మందికి కుటుంబ సభ్యుల పేర్లు జోడించబడ్డాయి. ప్రతి ఒక్కరూ తమ రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యుల పేర్లను ఆన్‌లైన్ ద్వారా తెలుసుకోవచ్చు.తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది.. దీని ద్వారా పాత , కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన సమాచారాన్ని సులభంగా పొందవచ్చు. పాత రేషన్ కార్డు నంబర్‌ను నమోదు చేయడం ద్వారా, కార్డులోని సభ్యుల జాబితాను చూడవచ్చు. అలాగే.. కొత్త పేర్ల కోసం చేసిన దరఖాస్తుల స్థితిని కూడా తెలుసుకోవచ్చు.మార్పులు, చేర్పుల కోసం దరఖాస్తు చేయని వారు కూడా ఈ పోర్టల్ ద్వారా తమ పేర్లను చెక్ చేసుకోవచ్చు. తెలంగాణలో ప్రభుత్వ పథకాలను అమలు చేయడానికి రేషన్ కార్డులను ముఖ్యమైన పత్రాలుగా పరిగణిస్తారు. దీంతో రేషన్ కార్డుల కోసం పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. తెలంగాణలో ఏ జిల్లాలో రేషన్ కార్డు ఉన్నా, ఏ రేషన్ షాపుకు వెళ్లినా, లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందుతాయి. ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయనున్నారు. ఉగాది పర్వదినాన ముఖ్యమంత్రి ఈ పథకాన్ని సూర్యాపేట జిల్లాలో ప్రారంభించారు.ముందుగా అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి. దాని కోసం ఇక్కడ క్లిక్ చేయండి. ఇక్కడ ఓపెన్ అయిన పేజీలో మీ జిల్లా పేరును సెలెక్ట్ చేసుకోవాలి.. దీంతో పాటు.. మీ సేవాలో ఇచ్చిన రిఫరెన్స్ నంబర్ ఎంటర్ చేయండి. లేదంటే.. మీ పాత రేషన్ కార్డు నంబర్ ఎంటర్ చేసినా.. మీ దరఖాస్తు స్థితి తెలుస్తుంది. ప్రజాపాలన ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు స్థానిక మండల ఆఫీసుల్లో తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చు.

# పెళ్లి చూపుల కోసం టిప్స్ అడిగిన అబ్బాయి.. ఒక్కో కామెంట్ డైమండే..

హైదరాబాద్: సోషల్ మీడియాను ఎవరికి నచ్చిన విధంగా వాళ్లు వాడేసుకుంటున్నారు.. మంచికి ఉపయోగించే వారు కొంతమంది ఉంటే.. చెడుకు వాడే వారు మరికొందరు ఉన్నారు. దీనిలో భాగంగానే ఇక్కడ ఓ సంఘటన జరిగింది. పెళ్లి చూపుల గురించి ఒక వ్యక్తి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, నెటిజన్లు తమదైన శైలిలో స్పందించారు. వారి సలహాలు నవ్వులు పూయించేలా, ఆలోచనలో పడేసేలా ఉన్నాయి. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.పెళ్లి చూపులు అనేది వివాహానికి ముందు కాబోయే వధూవరులు ఒకరినొకరు తెలుసుకునేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసే ఒక సాంప్రదాయ పద్ధతి. ఇది తరతరాలుగా భారతీయ సమాజంలో కొనసాగుతూ వస్తోంది. అయితే.. కాలక్రమేణా ఈ పద్ధతిలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా.. సాంకేతికత అభివృద్ధి చెందడం, సోషల్ మీడియా విస్తృతంగా అందుబాటులోకి రావడంతో ఈ ప్రక్రియలో గణనీయమైన మార్పులు సంభవించాయి. గతంలో.. కుటుంబ సభ్యులు, బంధువులు వధూవరుల గురించి సమాచారం సేకరించి సంబంధాలు కుదిర్చేవారు. ఈ ప్రక్రియలో వారి అభిప్రాయాలకు అంతగా ప్రాధాన్యత ఉండేది కాదు.కానీ.. నేడు యువతీయువకులు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే విషయంలో ఎక్కువ స్వేచ్ఛను కోరుకుంటున్నారు. ఇంటర్నెట్ , స్మార్ట్‌ఫోన్‌ల రాకతో.. పెళ్లి సంబంధాల కోసం అనేక వెబ్‌సైట్లు మరియు యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఇవి వధూవరులు తమ వివరాలను నమోదు చేసుకుని, తమకు కావలసిన లక్షణాలు ఉన్న భాగస్వామిని ఎంచుకునే అవకాశం కల్పిస్తున్నాయి. అంతేకాకుండా.. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు యువతీయువకులు తమ అభిప్రాయాలను, అనుభవాలను పంచుకోవడానికి ఒక వేదికగా మారాయి. పెళ్లి చూపులకు సంబంధించిన ఈ పోస్ట్ కూడా అలాంటిదే.'శుక్రవారం నాకు పెళ్లి చూపులు, ఏమైనా సలహాలుంటే చెప్పండి' అని ఒక వ్యక్తి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో పోస్ట్ చేయగా.. నెటిజన్లు తమదైన శైలిలో స్పందించారు. వారి సలహాలు నవ్వులు పూయించేలా.. ఆలోచనలో పడేసేలా ఉన్నాయి. కొందరు సరదాగా స్పందించగా, మరికొందరు సీరియస్‌గా సలహాలు ఇచ్చారు.ఒక నెటిజన్ చమత్కరిస్తూ.. పెళ్లి చూపులకు వెళ్లేముందు టెస్టోస్టెరాన్ సర్టిఫికేట్, సిబిల్ స్కోర్ తప్పనిసరిగా ఉండాలి అని సలహా ఇచ్చాడు. మరొకరు మరింత ముందుకెళ్లి.. ముందు అమ్మాయికి వేరే ఎవరితోనైనా సంబంధం ఉందో లేదో తెలుసుకో బ్రూ.. లేదంటే నీ జీవితం అంతే ఇక.. అని హెచ్చరించాడు. పోస్ట్ పెట్టిన వ్యక్తి దీనికి స్పందిస్తూ.. 'నేను అలా అడగలేను' అని బదులిచ్చాడు.చాలామంది అతనికి శుభాకాంక్షలు తెలుపుతూ 'ఆల్ ది బెస్ట్' అని కామెంట్ చేయగా.. అతను 'భయంగా ఉంది' అని బదులివ్వడం విశేషం. మరొక నెటిజన్ పెళ్లి చేసుకోవడం కన్నా ఒంటరిగా ఉండటమే మంచిదని అభిప్రాయపడ్డాడు. గతంలో అమ్మాయిలు పెళ్లి చూపులంటే భయపడేవారని.. కానీ ఇప్పుడు అబ్బాయిలు భయపడాల్సిన పరిస్థితి నెలకొందని మరొకరు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక నెటిజన్ మరింత వినూత్న సలహా ఇస్తూ.. 'సిబిల్ స్కోర్, టెస్టోస్టెరాన్ సర్టిఫికేట్‌తో పాటు శాలరీ పేమెంట్ స్లిప్ కూడా పట్టుకెళ్లు' అని సూచించాడు.మరొక నెటిజన్ తన అనుభవాన్ని పంచుకుంటూ.. 'బ్రో నాకు ఒక సంబంధం వచ్చింది. అమ్మాయి నేరుగా ఫోటో పెట్టమని అడిగితే పంపాను. అమ్మాయి మీరు చాలా నచ్చారని చెప్పింది. వాళ్ల అమ్మ నాన్న వచ్చి చూసుకుని మాకు అబ్బాయి ఒకే, మంచి రోజు చూసుకుని రండి అన్నారు. తర్వాత ఒక రోజు ఆ అమ్మాయి



నాతో చాలాసేపు మాట్లాడి మీరు నచ్చారని చెప్పింది. మా ఇష్టాయిష్టాలు పంచుకున్నాం. అంతా బాగానే ఉంది. కానీ సడన్‌గా ఏమైందో ఏంటో సారీ అండి మా అమ్మానాన్నకి మీరు నచ్చారనే ఓకే చెప్పాను.కానీ మీరు నాకు నచ్చలేదు అని షాక్ ఇచ్చింది బ్రో. నాకేం అర్థం కాలేదు. సో రేపు ఫిబ్రవరి 14 అనగా ఇది అంతా జరిగింది. అండ్ నేనే తనకి నచ్చలేదు అని చెప్పు పెళ్లి కాన్సెల్ చేయండి అని చాలా రిక్వెస్ట్ చేసింది బ్రో. రెండు వారాల తరువాత ఎవరినో లవ్ చేసి లేచిపోయింది అని తెలిసింది. బతికిపోయావు రా బాబు అనుకున్నా. చాలా డేంజర్ ఉన్నారు బ్రో గర్ల్స్ ఈ జనరేషన్ లో' అని తన బాధను చెప్పుకొచ్చాడు.నెటిజన్లు తమకు తోచిన విధంగా సలహాలు, సూచనలు చేశారు. ఈ పోస్ట్ సరదాగా పెట్టాడో, సీరియస్‌గా పెట్టాడో తెలియదు కానీ.. సోషల్ మీడియాలో వైరల్ అయింది. నెటిజన్లు ఇచ్చే సలహాలు కూడా ఆలోచింపజేసే విధంగానే ఉన్నాయి. ప్రస్తుత తరం ధోరణిని ఈ పోస్ట్ ప్రతిబింబిస్తుంది.

# మృతదేహాలు కొంటాం.. మీ బంధువులదైనా.. పక్కింటివాళ్లదైనా.. తీసుకొచ్చేయండి..!



హైదరాబాద్: వైద్య విద్యలో శరీర నిర్మాణ శాస్త్రం అధ్యయనానికి మృతదేహాలు అత్యవసరం కాగా, ప్రైవేటు వైద్య కళాశాలల్లో వాటి లభ్యత ఆందోళనకరంగా పడిపోయింది. ఈ కొరతను అధిగమించేందుకు కొన్ని కళాశాలలు అనైతిక మార్గాలను అవలంబిస్తున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర, కర్ణాటక వంటి సరిహద్దు ప్రాంతాల నుండి పేద కుటుంబాల మృతదేహాలను కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మృతదేహాల కొరతను తీర్చడానికి కొన్ని కళాశాలలు రబ్బరు బొమ్మలను ఉపయోగిస్తున్నప్పటికీ, ఇది విద్యార్థుల అనుభవపూర్వక అభ్యాసానికి ప్రత్యామ్నాయం కాదు. దీంతో దళారుల ద్వారా మృతదేహాలను కొనుగోలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.ప్రైవేటు వైద్య కళాశాలల్లో మృతదేహాల కొరత తీవ్రంగా ఏర్పడింది. వైద్య విద్యలో శరీర నిర్మాణం, అవయవాల పనితీరుపై అవగాహన కోసం విద్యార్థులకు మృతదేహాలు కీలకం. అయితే.. ప్రైవేటు కళాశాలలు ఇబ్బడిముబ్బడిగా పుట్టుకొస్తుండటంతో మృతదేహాల కొరత ఏర్పడింది. దీంతో కొన్ని కళాశాలలు అనైతిక మార్గాల్లో మృతదేహాలను సేకరిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.కొన్ని ప్రైవేటు వైద్య కళాశాలలు మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దు గ్రామాల పేద కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని దళారుల ద్వారా మృతదేహాలను కొనుగోలు చేస్తున్నాయని సమాచారం. మృతదేహానికి లక్ష రూపాయల వరకు చెల్లించడానికి కూడా సిద్ధపడుతున్నారని తెలుస్తోంది. అంత్యక్రియల ఖర్చు తప్పుతుందని, పైగా డబ్బు కూడా వస్తుందని దళారులు పేదలను నమ్మిస్తున్నారని ఆరోపణలున్నాయి.ప్రభుత్వ వైద్య కళాశాలలకు మృతదేహాలు రెండు రకాలుగా వస్తాయి. అనాథల మృతదేహాలు, రోడ్డు ప్రమాదాల్లో గుర్తుపట్టలేనంతగా దెబ్బతిన్న మృతదేహాలను కుటుంబ సభ్యులు గుర్తించకపోతే ఆసుపత్రులు స్వీకరిస్తాయి. ఇక కొందరు చనిపోయాక తమ శరీరాన్ని వైద్య కళాశాలలకు దానం చేయమని వీలునామా రాస్తుంటారు. ఇలాంటి మృతదేహాలకు ప్రభుత్వ వైద్య కళాశాలలకు కొరత ఉండదు. అయితే కొత్తగా ప్రైవేటు వైద్య కళాశాలలు పెరగడంతో వాటికి మృతదేహాల కొరత ఏర్పడింది. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కొన్ని ప్రైవేటు వైద్య కళాశాలలు వైద్య విద్య డైరెక్టరేట్‌కు లేఖలు రాశాయి.జాతీయ వైద్య కమిషన్ మార్గదర్శకాల ప్రకారం.. ప్రతి వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ల సంఖ్య ఆధారంగా అనాటమీ విభాగానికి మృతదేహాలు అవసరం. సాధారణంగా 250 సీట్లు ఉన్న వైద్య కళాశాలకు ఏడాదికి సగటున 10 మృతదేహాలు అవసరం. ఎంబిబిఎస్ మొదటి సంవత్సరంలోనే అనాటమీ ఒక ముఖ్యమైన సబ్జెక్టుగా ఉంటుంది. వైద్య విద్యలో భాగంగా మృతదేహాలను కోసి శరీర నిర్మాణం గురించి విద్యార్థులకు వివరిస్తారు. తర్వాత ఆ మృతదేహాలను ప్రత్యేక రసాయనాలతో నింపిన ఫార్మాలిన్ ట్యాంకుల్లో భద్రపరుస్తారు. దీని ద్వారా వైద్య విద్యార్థులకు మానవ శరీరంపై అనుభవపూర్వక జ్ఞానం వస్తుంది.కొన్ని వైద్య కళాశాలలు మృతదేహాలకు బదులుగా రబ్బరు బొమ్మలను ఉపయోగిస్తున్నాయి. అయితే మానవ శరీరంపై ప్రత్యక్ష అనుభవం లేకపోవడం వల్ల విద్యార్థులకు పూర్తి అవగాహన రాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోని మార్చురీల్లోని అన్‌క్లెయిమ్డ్ మృతదేహాలను ప్రైవేటు కళాశాలలకు విక్రయించేందుకు అనుమతిస్తూ గతంలో ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీ చేసింది. అయితే దీనిపై నైతికపరమైన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా ప్రవేట్ వైద్య కళాశాలలు ఇలా దళారుల ద్వారా శవాలను కొని.. పరిశోధనలకు ఉపయోగించడం ఆందోళన కలిగిస్తోంది.

# Meet Anita Anand, Canada's New Foreign Minister With Indian Origin

Indian-origin leader Anita Anand has become the new Foreign Minister in Canada at a time when Ottawa's relationship with the US and India has been strained.Prime Minister Mark Carney announced a significant Cabinet overhaul on Tuesday, appointing Indian-origin leader Anita Anand as Canada's new Foreign Minister. The reshape comes as Carney solidifies his newly re-elected Liberal government, following his victory last month and his earlier succession of Justin Trudeau as Prime Minister.Anand had earlier served as Defence Minister, and she has now replaced Melanie Joly as the Foreign Minister. The latter has now been given the Industry portfolio. However, François-Philippe Champagne has been retained his position as Finance Minister, and Dominic LeBlanc continues as Minister of US Trade amid ongoing trade tensions between Canada and the United States.Carney, a former central banker for both Canada and the UK, rose to power by pledging to counter US President Donald Trump's aggressive policies toward Canada while maintaining a measured, economic-focused leadership style.In the new Cabinet, 10 ministers have been dropped including Defence Minister Bill Blair. David McGuinty has been given Public Safety to Defence, while while ex-Goldman Sachs Canada CEO Tim Hodgson takes over as Natural Resources Minister-a role aligned with Carney's vision of transforming Canada into an energy "superpower" through large-scale infrastructure projects.Notably, former journalist Evan Solomon joins as the inaugural Minister of Artificial Intelligence, reflecting the government's focus on emerging technologies. The Cabinet maintains gender parity, with women holding half the positions-a continuity from Trudeau's administration.Public Services and Procurement Minister (overseeing COVID-19 vaccine procurement)Defence Minister (2021-2023), managing Canada's military aid to Ukraine and addressing misconduct in the Armed ForcesTransport and Internal Trade Minister (2024)She was born on May 20, 1967, in Kentville, Nova Scotia to Indian immigrant doctors - her mother (Saroj) from Punjab and father (SV Anand) from Tamil Nadu. Her family moved to Canada in the 1960s. Her two siblings are Gita and Sonia.Anand earned degrees from Oxford, Dalhousie, and the University of Toronto before building a distinguished career in law and public service. She and her husband, lawyer John Knowlton, reside in Oakville with their four children.

# Amid Rising Threats, EAM Jaishankar Gets Security Boost, Bulletproof Car Approved



External Affairs Minister S. Jaishankar is set to receive a security upgrade following a request from the Ministry of External Affairs due to escalating tensions between India and Pakistan along the Line of Control. A bulletproof car is expected to be added to his security detail.According to multiple media reports, the Delhi Police has asked the Union Home Ministry to carry out a threat assessment. As part of the upgrade, the police are likely to increase the number of spotters stationed outside the minister's residence and office, assign an escort car, and issue a new call sign for him.Delhi Police Commissioner Sanjay Arora recently convened a meeting with senior officers to discuss security for VIPs who have publicly criticized Pakistan, particularly on social media, following India's strikes on terror camps in Pakistan.Jaishankar currently receives Z-category security cover from the CRPF, which includes six armed personnel for mobile security and an additional 10 officers for residence protection. He had previously been provided with Z-plus cover.In addition to Jaishankar, the Delhi Police is also reviewing the security arrangements for Foreign Secretary Vikram Misri, according to reports.Z-plus security is the highest level of protection available, second only to the SPG cover. It consists of 55 personnel, including CRPF commandos, who provide round-the-clock protection. If necessary, National Security Guard (NSG) commandos are also deployed based on intelligence assessments. This level of security includes a bulletproof vehicle and 24/7 escort service in three shifts.Currently, around 200 individuals, including Union Home Minister Amit Shah and prominent Congress leaders like Sonia Gandhi, Rahul Gandhi, and Priyanka Gandhi Vadra, are covered under the CRPF's VIP security program. Several high-profile celebrities also receive protection from the force.

# India To Keep Indus Waters Treaty Suspended Until Pakistan Ends Cross-Border Terrorism: MEA



India has stated unequivocally that unless Pakistan ceases its support for cross-border terrorism, the Indus Waters Treaty will remain suspended. Pakistan's actions regarding terror operations against India will be the only determinant of any future engagement on the pact, according to a statement from the Mini stry of External Affairs (MEA). The suspension coincides with increased tensions after the terror assault in Pahalgam and India's forceful Operation Sindoor response.India has asserted that while it remains committed to its legal and diplomatic responsibilities, the treaty cannot function normally under the threat of persistent terrorism. The MEA emphasized that peace and cooperation are only possible when there is a complete and verifiable halt to cross-border terror operations emanating from Pakistani soil.According to a Cabinet Committee on Security (CCS) resolution on April 23, India has chosen to maintain the suspension of the Indus Waters Treaty until Pakistan formally withdraws its support for cross-border terrorism. Climate change, demographic changes, and technology improvements have changed the dynamics and created new realities on the ground, stressed MEA spokesperson Randhir Jaiswal. Jaiswal noted that although the preamble of the 1960 Indus Waters Treaty stated that it was signed with brotherhood and goodwill, Pakistan has consistently betrayed these ideals by aiding cross-border terrorism. India has made a major diplomatic move by formally suspending the pact, a historic deal mediated by the World Bank.As part of India's larger diplomatic efforts against Pakistan, Prime Minister Narendra Modi had previously said that "water and blood can't flow together" in reference to the treaty's suspension. "Terror and trade cannot go together, water and blood cannot flow together," he continued, highlighting India's unwavering position against Pakistan's backing of terrorism.

# Rupee Rallies Amid Trade Pact and Economic Resilience



On Tuesday, the Indian rupee showcased a notable rally, starting the trading session at 84.65 against the US dollar, a substantial increase of 75 paise from its last closing at 85.38 per dollar. This improvement came amidst anticipation of the trading range for the day lying between 84.50 and 85.25, as forecasted by market experts. The strengthening of the dollar was further supported by a significant trade agreement reached between the US and China, which encompasses the US reducing tariffs on Chinese products from 145% to 30% for a period of 90 days. Concurrently, China has agreed to lower tariffs on American goods from 125% to 10% for the same duration. This bilateral pact also includes the establishment of a mechanism for ongoing discussions on economic and trade relations between the two nations.Analysts predict that any new developments in geopolitical affairs could play a crucial role in determining the future trajectory of the Indian rupee. Over the fiscal year 2025, the rupee experienced fluctuations, trading between 83.10 and 87.6 against the US dollar. Following the US election outcomes, the currency initially faced depreciation, losing 2.4% in value over the year, largely due to continuous foreign portfolio investor (FPI) outflows and the strength of the US dollar. However, despite these adversities, the rupee managed to maintain relative stability in comparison to other global currencies. This resilience is attributed to India's robust government finances, a shrinking current account deficit, enhanced liquidity conditions, and moderating oil prices, as outlined in the NSE's 'Market Pulse Report' for April.Towards the fiscal year's close, a weakening of the US dollar and a resurgence of FPI inflows into Indian debt markets allowed the rupee to recuperate, gaining 2.4% in March 2025. The rupee's average annual volatility was recorded at 2.7% for FY25, making it one of the least volatile among major emerging market currencies. This is a testament to India's solid external financial position and effective foreign exchange management strategies. The report further elaborates, "However, the rupee remained overvalued, with the 40-currency trade weighted REER rising to 105.3, although both REER and NEER moderated gradually from H1FY25, indicating an easing of overvaluation. The one-year forward premium for the rupee continued to moderate, reflecting changing premium dynamics and India's macroeconomic resilience."In conclusion, the Indian rupee demonstrated a notable performance, influenced by international trade dynamics and domestic economic factors. Its ability to remain stable amid global currency fluctuations underscores the effectiveness of India's economic policies and forex management practices.

# Miss World Competition: Indian winners list and details are here



With Hyderabad turning into the global hub for the ongoing Miss World 2025 pageant, it's a good moment to look back at India's powerful legacy in this competition. While this year's winner is yet to be announced, India has already made history six times at Miss World, and each win carries its own story of beauty, intelligence, and ambition.It began with Rita Faria in 1966, the first Asian and the first medical doctor to ever win the title. Nearly three decades later, Aishwarya Rai claimed the crown in 1994 and quickly became an international icon. Diana Hayden followed in 1997, and Yuktamukhi in 1999. In 2000, Priyanka Chopra followed, catapulting her into international fame. Manushi Chhillar, a medical student who became a pageant queen in 2017, was the most recent Indian winner. Judges were delighted by her composure and social activities.In the history of Indian pageants, the year 2000 is still unrivaled. In that one year, Indian women achieved a historic clean sweep on three international stages: Priyanka Chopra won Miss World, Lara Dutta won Miss Universe, and Dia Mirza won Miss Asia Pacific.With six Miss World titles between them, India and the UK are now on equal footing. The only country ahead is Venezuela. The globe is keeping a close eye on the 2025 edition; will India add a seventh to its list? Hyderabad may experience yet another glorious moment.

# Indians Lead UK Visa Allocations in 2024



India's thirst for international travel, particularly for academic and professional reasons, is undeniably high. This is further evidenced by recent figures concerning the United Kingdom's visa allocations, which place Indian citizens at the forefront of visa recipients. In 2024, Indians were awarded a significant portion of the UK's work and student visas, highlighting the country's ongoing preference for the UK as a destination for education and employment.In the realm of work visas, the UK issued a total of 369,419 visas in 2024, with Indians securing 81,463 of these. This accounts for an impressive 22% of all work visas, underscoring the substantial presence of Indian professionals in the UK. Following India, Pakistan and Nigeria were significant recipients as well, but with considerably smaller shares of 9% and 7%, respectively.

**Indian Students Lead in UK Visa Allocations**

The trend was similarly observed in the issuance of student vis as. A whopping 419,313 student visas were issued by the UK in 2024, with Indian students claiming 92,355 of these. This means that nearly a quarter, precisely 23%, of all student visas went to Indians. This statistic not only reaffirms the preference of Indian students for UK educational institutions but also highlights the UK as a leading destination for international students from India.The data presented paints a clear picture of India's leading role in the UK's foreign visa allocations. With both work and student visas, Indian nationals are availing them selves of opportunities in the UK more than any other non-EU nationals. This trend not only reflects the strong educational and professional ties between India and the UK but also points towards the growing globalization of the Indian workforce and student body.In conclusion, the latest statistics on UK visa issuance vividly illustrate India's dominant position in the realm of international travel for education and employment. With Indian nationals receiving the highest share of both work and student visas, the figures underscore the strong connection between the two nations and the continued allure of the UK as a prime destination for Indian students and professionals.

# India Fires Back At Trump Tariffs: What Next?



It is already known that the United States president Donald Trump has been imposing irrational taxation slabs, and tariffs on foreign countries. He continued on the same path while imposing additional tariffs on the metal products belonging to India as well.However, India is in no mood to go down to the pressure that is being asserted by the United States president, and the same can be understood from the latest retaliation efforts.According to the latest reports, India has informed the World Trade Organization (WTO) of its plan to impose retaliatory tariffs on U.S. goods, responding to renewed American import duties on Indian steel and aluminium. The United States reintroduced 25% tariffs on these metals in March 2025, echoing a similar move made in 2018 under former President Donald Trump.India claims that these tariffs affect around $7.6 billion worth of its exports. In its WTO submission, India stated it would suspend trade concessions on selected U.S. products to recover equivalent losses. This step aims to maintain trade balance and protect Indian economic interests, asserting that the U.S. actions violate global trade norms.The decision marks a notable shift, especially after the 2023 agreement where both countries resolved six WTO disputes and India dropped retaliatory duties on 28 U.S. products like almonds and apples. The reimposition of American tariffs has now forced India to reconsider its trade strategy.Had conveniently imposed heavy tariffs on India and Prime Minister Modi rightly reflected back at the same with his retaliator tariffs and it has to be seen where this trade war will end up. What is for certain here is that India is not ready to go down to the pressure that is being put on them by the United States.

# Trump Towers II Sells Out on Launch Day in Gurugram




In a remarkable display of luxury real estate demand, Gurugram witnessed the entire stock of the second Trump Towers project being snapped up on its debut day. This venture, a collaboration between developers Smartworld and Tribeca, saw all 298 of its units claimed, bringing in a staggering ?3,250 crore in sales. This event underscores the considerable allure of high-end residences in the area, as buyers eagerly secured homes priced from 8 crore to 15 crore.The project, featuring two majestic 51-storey towers, not only highlights Gurugram's appeal as a destination for deluxe living but also sets a new benchmark in the luxury real estate sector. With penthouses in the development, collectively worth ?125 crore, also finding buyers immediately, the city's status as a premier location for upscale housing is further reinforced. This development follows the success of the first Trump-branded residential project in North India, Trump Towers Delhi NCR, which too is located in Gurugram and was launched in 2018.The sell-out of Trump Towers Delhi NCR, expected to hand over keys to owners later this month, had already set high expectations. This latest achievement with the second Trump Towers project not only meets but surpasses those expectations, demonstrating an unwavering interest in premium living spaces within the region. The twin-tower scheme thus not only marks a significant milestone for Gurugram's luxury real estate market but also solidifies its position as a leading hub for high-end residential projects in North India

# From Wickets to the Assembly: Kaushik Reddy's Dual Journey



Once a formidable force on the cricket field, Huzurabad BRS MLA Padi Kaushik Reddy has a rich history that intertwines sports and politics. Before stepping into the political arena of Telangana in 2018, Kaushik made waves in the cricketing world, representing Hyderabad in first-class cricket and even participating in the Indian Cricket League (ICL). His journey from cricket pitches to political platforms reveals a man of diverse talents and passions.A notable highlight of Kaushik's cricket career was his performance in a Ranji Trophy match against Mumbai, where he claimed the wicket of the now Indian cricket team captain, Rohit Sharma. Kaushik reminisced about this pivotal moment, sharing a newspaper clipping with the headline "Kaushik Strikes – Rohit Sharma Out". In that match, he showcased his bowling prowess, taking four wickets and giving away only 48 runs.Reflecting on his cricketing days, Kaushik expressed his enduring love for the game, stating, "Cricket has always been a deep passion of mine, and recently I came across some old newspaper clippings that stirred up a wave of nostalgia. One memory that stood out was the unforgettable moment when I dismissed the current Indian captain, Rohit Sharma. Moments like these are truly golden." This sentiment underscores the significant impact cricket has had on his life, marking moments of triumph that remain close to his heart.Moreover, Kaushik's recollection of his sporting achievements goes beyond just personal accolades. He emphasized the collective success, adding, "As I revisit those cherished experiences, I especially recall the crucial role I played in securing a memorable victory for Hyderabad against Mumbai." His contributions were not just about individual glory but also about propelling his team to victory, highlighting his team spirit and commitment to collective success.Throughout his cricketing career, Kaushik appeared in 15 first-class matches and 12 List-A games, until he shifted gears to politics in 2018. His transition from sports to serving as an MLA in Telangana showcases a remarkable journey of dedication and service in two very different fields.In summary, Padi Kaushik Reddy's transition from cricket to politics illustrates a multifaceted career, mark ed by significant achievements in both arenas. From bowling out one of cricket's finest to shaping the political landscape of Telangana, Kaushik's journey is a testament to his versatile talent and passion for both cricket and public service.

# Most Unexpected! Trump Wants Dinner With India, Pakistan PMs



The President of United States of America, Donald Trump has this reputation of being one of the most entertaining global politicians in the world. The kind of political commentary and projections that he makes usually grab the attention of the world very easily.Trump has done something like this again now, as he commented about the bilateral relationship relationships between India and Pakistan, and had a very interesting theory about the same.Trump commented that India and Pakistan had a very serious conflict and it was United States, which intervened and settled the issue. "Conside ring the kind of conflict that these two countries with nuclear powers had, millions of people could have died from it."Trump commented that the situation is under control now and further confirmed that the Prime Minister of India and Pakistan are in an understanding now.Not stopping there, Trump commented that he would like to have the Prime Minister of the two countries for a dinner sometime and would like to have a discussion on the series of events that unfolded.While India is blatantly saying that they are placed to bothered about the trade discussions with the Pakistani representatives, it must be noted that Trump wants to have them both for a dinner sometime. This is the kind of attention, grabbing comments that make one of the most entertaining leaders across the globe.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM










## దక్షిణాఫ్రికా ప్రధాన బలం.. బలగం ఇదే- ఆసీస్‌తో ఫైనల్స్ పోరు



ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ గడువు సమీపిస్తోంది. జూన్ 11వ తేదీన లార్డ్స్ వేదికగా ఈ మ్యాచ్ ఆరంభం కానుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా.. దక్షిణాఫ్రికాతో తలపడనుంది. డబ్ల్యూటీసీ ఫైనల్స్‌లో అడుగుపెట్టడం దక్షిణాఫ్రికాకు ఇదే తొలిసారి.డబ్ల్యూటీసీ ఫైనల్స్ ఆడబోయే జట్టును దక్షిణాఫ్రికా ప్రకటించింది. మొత్తం 15 మంది ప్లేయర్లతో కూడిన టీమ్ ఇది. టెంబా బావుమా కేప్టెన్సీలో ఈ జట్టు.. పాట్ కమ్మిన్స్ సారథ్యాన్ని వహించే ఆస్ట్రేలియాను ఢీ కొట్టబోతోంది. జట్టులో మొత్తం ఆరు మంది బౌలర్లకు చోటు దక్కడం ప్రాధాన్యతను సంతరించుకుంది.వీరిలో నలుగురు పేస్ బౌలర్లు, ఇద్దరు స్పిన్నర్లు. గాయం కారణంగా చివరి సిరీస్‌కు దూరమైన లుంగి ఎన్గిడికి చోటు దక్కిందీ జట్టులో. కగిసొ రబడ, మార్కొ జన్‌సెన్, డేన్ పీటర్సన్, కోర్బిన్ బోష్క్.. ఆస్ట్రేలియాపై పేస్ అటాక్‌కు రెడీ అయ్యారు. కేశవ్ మహరాజ్, సెనురాన్ ముత్తుస్వామి స్పిన్ బౌలింగ్ డిపార్ట్‌మెంట్‌లో కంటిన్యూ అయ్యారు.బౌలర్లు కగిసొ రబడ, మార్కొ జన్‌సెన్, లుంగి ఎన్గిడితో పాటు ఓపెనర్ ఎయిడెన్ మార్క్‌రమ్, ఓపెనర్ కమ్ వికెట్ కీపర్ బ్యాటర్ రియాన్ రికెల్టన్, మిడిలార్డర్ బ్యాటర్ ట్రిస్టన్ స్టబ్స్ ప్రస్తుతం ఐపీఎల్ 2025 ఆడుతున్నారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌కు ఇంకా సమయం ఉన్నందున వీళ్లందరూ కూడా ఐపీఎల్ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండనున్నారు. దక్షిణాఫ్రికా 12 టెస్టుల్లో 8 విజయాలతో 69.44 పాయింట్ల శాతంతో డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్ 2025 చేరిన మొట్టమొదటి జట్టుగా ఆవిర్భవించింది. డబ్ల్యూటీసీ ఫైనల్స్ చేరడం కూడా ఇదే తొలిసారి. సెంచూరియన్ పార్క్ స్టేడియంలో పాకిస్తాన్‌తో తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఘన విజయాన్ని సాధించడం ద్వారా ఫైనల్స్‌కు అర్హత సాధించింది.డబ్ల్యూటీసీ ఫైనల్స్ ఆడే ఆస్ట్రేలియా జట్టులో- టెంబా బావుమా (కేప్టెన్), టోనీ డి జోర్జి, ఎయిడెన్ మార్క్‌రమ్, వియాన్ ముల్డర్, మార్కొ జన్‌సెన్, కగిసో రబడ, కేశవ్ మహరాజ్, లుంగి ఎన్గిడి, కార్బిన్ బాష్, కైల్ వెర్రెయిన్, డేవిడ్ బెడింగ్‌హామ్, ట్రిస్టన్ స్టబ్స్, రియాన్ రికెల్టన్ (వికెట్ కీపర్), సెనురన్ ముత్తుసామికి ఉన్నారు. అంతకు ముందే- క్రికెట్ ఆస్ట్రేలియా తన జట్టును ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ జట్టులో- పాట్ కమిన్స్ (కేప్టెన్), స్కాట్ బోలాండ్, అలెక్స్ కారీ, కామెరాన్ గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, సామ్ కొన్‌స్టాస్, మాట్ కుహ్నెమాన్, మార్నస్ లాబుషేన్, నాథన్ లియోన్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్ ఉన్నారు. బ్రెండన్ డాగెట్.. ట్రావెలింగ్ రిజర్వ్ ప్లేయర్.

## గిల్ వర్సెస్ పంత్.. ఇద్దరిలో అత్యంత ధనవంతుడు ఎవరు?

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ కావడంతో టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌ను నియమిస్తారని వార్తలు వస్తున్నాయి. మరోవైపు రిషబ్ పంత్ జట్టులో ఉండటంతో శుభ్‌మన్ గిల్‌కు అవకాశం ఉండకపోవచ్చని కూడా ఊహాగానాలు వస్తున్నాయి. ఈ పరిస్థితిలో శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్‌లలో ఎవరు ఎక్కువ ప్రజాదరణ పొందిన క్రికెటర్, ఎవరి బ్రాండ్ విలువ ఎక్కువ అనేది తెలుసుకుందాం. భారత క్రికెట్ జట్టులో 25 ఏళ్ల యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ మైదానంలోనే కాకుండా.. ప్రపంచంలో కూడా తన విలువను పెంచుకుంటున్నాడు.2024లో శుభ్‌మన్ గిల్ నికర విలువ దాదాపు రూ.34 కోట్లు. భారత్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన యువ ఆటగాళ్లలో ఒకరైన శుభ్‌మన్ గిల్‌ను ఐపీఎల్ 2025 సీజన్‌లో దాదాపు రూ.34 కోట్లు. భారత్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన యువ ఆటగాళ్లలో ఒకరైన శుభ్‌మన్ గిల్‌ను ఐపీఎల్ 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ రూ.16.50 కోట్లకు నిలుపుకుంది. ఇంకా శుభ్‌మన్ గిల్ బీసీసీఐ 2024-25 కేంద్ర ఒప్పందంలో ఏ గ్రేడే కేటగిరీలో చేర్చబడ్డాడు. శుభ్‌మన్ గిల్ సంవత్సరానికి రూ.5 కోట్ల జీతం పొందుతాడు.అంతే కాకుండా శుభ్‌మన్ గిల్ నైక్, జేబీఎల్, జిల్లెట్, కోకా-కోలా, బీట్స్ బైద్రా, ఎంఆర్‌ఎఫ్, సియేట్, కాసియో, టాటా క్యాపిటల్, మై 11 సర్కిల్ వంటి 10కి పైగా బ్రాండ్లతో ఒప్పందాలు కుదుర్చుకుంది. శుభ్‌మన్ గిల్ ప్రతి కాంట్రాక్టుకు రూ.50-60 లక్షలు పొందనున్నాడు. ఎంఆర్‌ఎఫ్ ఒప్పందం ద్వారా సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, బ్రియాన్ లారా వంటి ప్రపంచ స్థాయి ఆటగాళ్లతో చేరాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో 11 మిలియన్లకు పైగా ఫాలోవర్లను కలిగి ఉన్న శుభ్‌మన్ గిల్, పంజాబ్‌లో విలాసవంతమైన ఇల్లు, రేంజ్ రోవర్‌తో సహా అనేక రకాల వాహనాలతో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నాడు.మరోవైపు మరో భారత బ్యాటర్ రిషబ్ పంత్ రూ.100 కోట్ల నికర ఆస్తులతో అత్యంత ధనిక యువ క్రికెటర్‌గా నిలిచాడు. ఐపీఎల్ 2025 వేలంలో లక్నో సూపర్ జెయింట్స్ రిషబ్ పంత్‌ను రూ.27 కోట్లకు కొనుగోలు చేసింది. దీంతో రిషబ్ పంత్ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పారితోషికం పొందిన ఆటగాడిగా నిలిచాడు. బీసీసీఐ 2024-25 కాంట్రాక్టులో ఏ గ్రేడ్‌కు పదోన్నతి పొందిన రిషబ్ పంత్ వార్షిక జీతం రూ.5 కోట్లు పొందుతాడు. ఇది కాకుండా వారు టెస్ట్ మ్యాచ్‌కు రూ.15 లక్షలు, వన్డే మ్యాచ్‌కు రూ.6 లక్షలు, టీ20 మ్యాచ్‌కు రూ.3లక్షల చొప్పున విడిగా జీతాలు కూడా పొందుతారు.ఒక్కో డీల్‌కు రూ.3.5 నుంచి 4 కోట్లు వసూలు చేసే రిషబ్ పంత్ బ్రాండ్ విలువ 15 మిలియన్ అమెరికన్ డాలర్లు. వచ్చే ఏడాది ఇది 30 నుంచి 40 శాతం పెరుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రిషబ్ పంత్‌కు ఆడి ఏ8, ఫోర్డ్ ముస్తాంగ్ జీటీ వంటి లగ్జరీ కార్లు ఉన్నాయి. అలాగే రూర్కీ, ఢిల్లీలో కోట్ల విలువైన ఇళ్లు కూడా ఉన్నాయి.

## యంగ్ హీరోతో శ్రీలీల రొమాన్స్ అంతా ప్రీప్లాన్డ్ గానా?

తెలుగు హీరోయిన్ శ్రీలీల బాలీవుడ్ లో ఎంట్రీ ఇస్తోన్న సంగతి తెలిసిందే. హిట్ ఫ్రాంచైజీ ఆషీకీ నుంచి రిలీజ్ అవుతున్న మూడవ చిత్రమిది. ఇందులో అమ్మడు కార్తీక్ ఆర్యన్ కి జోడీగా నటిస్తుంది. అనురాగ్ బసు ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నాడు. ఇటీవలే ఓ బిగ్ షెడ్యూల్ కూడా పూర్తయింది. ఇందులో కార్తీక్ ఆర్యన్- శ్రీలీ మధ్య ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ పీక్స్ లో ఉంటుందని ఇప్పటికే ప్రచారంలో ఉంది.ఇద్దరి మధ్య పెదవి ముద్దులు..ఇంటిమేట్ సన్నిశాలతో రక్తి కట్టించడం ఖాయమంటూ ప్రచారం జరుగుతోంది. సరిగ్గా ఇదే సమయంలో ఇద్దరు ప్రేమలో పడ్డట్లు కూడా వార్తలొచ్చాయి. అటు పైకార్తీక్ ఆర్యన్ ఇంటికి శ్రీలీల తల్లితో పాటు అటెండ్ అవ్వడంతో? ఈ ప్రేమ వ్యవహారమంతా నిజమా? అని బాలీవుడ్ కోడై కూసింది. అయితే ఈ ప్రచారాన్ని శ్రీలీల వెంటనే ఖండించింది.ఇద్దరి మధ్య ఎలాంటి లవ్ లేదని...కార్తీక్ ఆర్యన్ కుటుంబంతో తనకు ఎంతో కాలంగా తెలుసనని...రెండు కుటుంబాల మధ్య మంచి అనుబంధం ఉందని వివరణ ఇచ్చింది. దీంతో కార్తీక్ కేవలం స్నేహితుడు మా త్రమేనని క్లారిటీ వచ్చింది. తాజాగా కార్తీక్ ఆర్యన్ కూడా శ్రీలీల వృత్తి నైపుణ్యాల గురించి ఆకాశానికి ఎత్తే సాడు. తాను ఎంతో ప్రతిభావంతురాలు అన్నాడు. సెట్ లో ఎంతో కమిట్ మెంట్ తో..డెడికేషన్ తో పని చేస్తుందన్నాడు.ఎంతో సహనంతో ఉంటుందన్నాడు. దీంతో అనురాగ్ బస్ కావాలనే శ్రీలీలను ఈసినిమాకు ఎంపిక చేసినట్లు వినిపిస్తుంది. ఇద్దరు మంచి స్నేహితులైతే ఒకర్ని ఒకరు అర్దం చేసుకోగలరు. ఈ రిలేషన్ షిప్ రొమాంటిక్ సన్నివేశాల మేకింగ్ పరంగా దర్శకుడికి సులభం అవుతుంది. కొత్త నటీనటులతో ఇలాంటి సన్నివేశాలు అంత సులభం కాదు. ఎంతో అండర్ స్టాండింగ్ ఉంటే తప్ప ఇంటిమేట్ సన్నివేశాలు సాధ్యం కాదు. ఆ ప్లాన్ లో భాగంగానే కార్తీక్ ఆర్యన్ స్నేహితురాలైన శ్రీలీలను ప్రత్యేకించి తీసుకున్నారని వార్తలొస్తున్నాయి.



## నయన్ కెరీర్లోనే మొదటిసారి ఇలా!

సౌత్ ఇండియన్ సినిమాలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది నయనతార. లేడీ సూపర్ స్టార్ గా ప్రశంసలు అందుకుంటున్న నయనతార చాలా కాలంగా ఎంతో డిమాండ్ ఉన్న హీరోయిన్లలో ఒకరిగా గుర్తింపు సొంతం చేసుకుంది. పలు సక్సెస్‌ఫుల్ సినిమాలు, మంచి ట్రాక్ రికార్డుతో నయనతార కమర్షియల్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలుగుతోంది.పెళ్లి అయినప్పటికీ నయన్ క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. మునుపటి లానే సినిమాలు చేస్తూ కెరీర్ లో ముందుకు దూసుకెళ్తుంది. స్టార్ హీరోయిన్ గా సత్తా



చాటుతూ అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకునే హీరోయిన్ గా కొనసాగుతున్న నయన్ ఇప్పుడు తీసుకున్న ఓ నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది.అనిల్ రావిపూడి డైరెక్టర్ గా మెగాస్టార్ చిరంజీవి హీరోగా తెరకెక్కుతున్న తెలుగు సినిమా కోసం నయనతార తన రెమ్యూనరేషన్ ను ఎవరూ ఊహించని విధంగా తగ్గించిందని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మలయాళ సినిమాతో ఇండస్ట్రీకి అడుగుపెట్టి హీరోయిన్ గా కెరీర్ ను స్టార్ట్ చేసింది నయనతార.అప్పట్నుంచి తమిళ, తెలుగు సినిమాలతో పాటూ మొన్నామధ్య జవాన్ సినిమాలో షారుఖ్ తో కలిసి బాలీవుడ్ లో ఎంటరై అక్కడ కూడా భారీ అభిమానులను సొంతం చేసుకుంది నయన్. తెలుగులో నయనతార చివరిగా గాడ్‌ఫాదర్ సినిమాలో నటించింది. ఆ తర్వాత నయన్ నుంచి మరో తెలుగు సినిమా వచ్చింది లేదు. ఇప్పుడు మళ్లీ మెగాస్టార్ తో కలిసి నయన్ స్క్రీన్ షేర్ చేసుకోబోతుంది.అయితే ముందుగా ఈ సినిమా కోసం నయనతార రెమ్యూనరేషన్ రూ.18 కోట్లు అని వార్తలొచ్చాయి కానీ ఇప్పుడు ఆఖరిగా ఆమె పారితోషికాన్ని నిర్మాతలు రూ.6 కోట్లకు ఫిక్స్ చేసినట్టు సమాచారం. అయితే సడెన్ గా నయన్ రెమ్యూనరేషన్ తగ్గించడం ఆమె బ్రాండ్ వాల్యూకి దెబ్బ అని కొందరంటుంటే చిరంజీవి సినిమా రీజనల్ మూవీ కాబట్టే నయన్ తక్కువ ఛార్జ్ చేస్తుందని, టాక్సిక్ లాంటి భారీ ప్రాజెక్టులకు ఆమె భారీగానే ఛార్జ్ చేస్తుందని, పలు క్రేజీ ప్రాజెక్టులతో నయన్ మార్కెట్ చాలా స్ట్రాంగ్ గా ఉందని మరికొందరంటున్నారు. ఇదిలా ఉంటే కెరీర్ స్టార్టింగ్ నుంచి రెమ్యూనరేషన్ ను పెంచుకుంటూనే వెళ్తున్న నయన్ తన కెరీర్లో మొదటిసారి రెమ్యూనరేషన్ ను తగ్గించింది.

## లెనిన్ పూర్తయ్యాకే నాగ్ అనౌన్స్ మెంట్..?

కింగ్ నాగార్జున నా సామిరంగ సినిమా తర్వాత నెక్స్ట్ సినిమా అనౌన్స్ మెంట్ చేయలేదు. అక్కినేని ఫ్యాన్స్ నాగార్జున తర్వాత సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఉన్నారు. కానీ నాగ్ మాత్రం ఎందుకో ఇంకా టైం తీసుకుంటున్నాడు. ఐతే నాగార్జున సినిమా లేట్ కి కారణం అక్కినేని అఖిల్ అని తెలుస్తుంది. అఖిల్ కూడా ఏజెంట్ సినిమా తర్వాత గ్యాప్ తీసుకున్నాడు. సూపర్ హిట్ కోసం ఎంతో ఈగర్ గా ఎదురుచూస్తున్న అఖిల్ ఈసారి పక్కా ప్లానింగ్ తో వస్తున్నట్టు తెలుస్తుంది. అఖిల్ నెక్స్ట్ సినిమాకు లెనిన్ అనే టైటిల్ ఫిక్స్ చేశారు. సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలు పెట్టారో ఏమో కానీ టీజర్ తో సర్ ప్రైజ్ చేశారు.ఐతే అఖిల్ లెనిన్ కి నాగార్జున నెక్స్ట్ సినిమాకు సంబంధం ఏంటంటే.. అఖిల్ లెనిన్ సినిమాను సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో తెరకెక్కిస్తున్నారు. ఐతే ఈ సినిమాకు నాగార్జున కూడా సహ నిర్మాతగా ఉన్నాడు. అన్నపూర్ణ బ్యానర్ కూడా లెనిన్ సినిమాకు కో ప్రొడ్యూసర్ గా పనిచేస్తుంది. సో సితార, అన్నపూర్ణ రెండు బడా బ్యానర్ లు కలిసి ఈ సినిమా చేస్తున్నారు. నాగార్జున కూడా లెనిన్ సినిమా పనుల్లోనే బిజీగా ఉన్నాడట.యువ హీరోలంతా డిఫరెంట్ సినిమాలతో మాస్ హిట్ కొడుతున్న నేపథ్యంతో ఇంత బ్యాక్ గ్రౌండ్ ఉండి అఖిల్ వెనుకపడడం ఇబ్బంది కరంగా ఉంది. అందుకే నాగార్జున లెనిన్ మీద స్పెషల్ ఫోకస్ చేసినట్టు తెలుస్తుంది. లెనిన్ సినిమా విషయంలో నాగ్ ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది. ఆ సినిమా పూర్తైన తర్వాతే తన సొంత సినిమా చేయాలని అనుకుంటున్నాడట నాగార్జున.నా సామిరంగ సినిమాతో సూపర్ సక్సెస్ అందుకున్న నాగార్జున ఇలా ఫ్యాన్స్ ని వెయిటింగ్ లో పెట్టడం కాస్త ఇబ్బందిగానే అనిపించినా నెక్స్ట్ తన సినిమా విషయంలో కూడా భారీ ప్లానింగ్ తో ఉన్నారని తెలుస్తుంది. తప్పకుండా ఈసారి అటు అఖిల్ ఇటు నాగార్జున మరోసారి ఫ్యాన్స్ ని అలరించే సినిమాతో వస్తారని తెలుస్తుంది. నాగార్జున 100 సినిమా ప్రయత్నాలు కూడా మొదలయ్యాయని టాక్. ఐతే మైల్ స్టోన్ మూవీ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయేలా ఉండాలని నాగార్జున ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM